ఆంధ్రపత్రిక

319304

THE ANDHRA PATRIKA- MADRAS. సంపుటం 43 సంచిక 32 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO గురువారం 3-5-1956 Reg No M 1118 6 పేజీలు 1 అణా

జనాభా నిష్పత్తిపై హైదరాబాదు ఉద్యోగుల పంపకం

జాతీయాభివృద్ధి మండలి సమావేశం పార్లమెంటు భవనంలో మే 1 న ప్రధానమంత్రి శ్రీ జవహర్లాల్ నెహ్రూ అధ్యక్షతన జరిగింది.

సంఖ్యలో, జీతాల్లో తగ్గింపులు ఉండవు: ప్రధాన కార్యదర్శుల నిర్ణయం

మే 15 లేక 16 న కేంద్ర ప్రతినిధుల సమక్షంలో ప్రభుత్వ ఆమోదం కోసం పునః పరిశీలన

హైదరాబాదు, మే 2 హైదరాబాదు ఉద్యోగులను రాష్ట్రవిభజన అనంతరం ఆంధ్రప్రదేశ్, మైసూరు, బొంబాయి రాష్ట్రాలకు తెలంగాణా, కన్నడ, మరాఠ్వాడా ప్రాంతాల జనాభాల నిష్పత్తినిబట్టి పంపకం చెయ్యాలని హైదరాబాద్, ఆంధ్ర, బొంబాయి, మైసూరు ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులు ఇక్కడ రెండు రోజులు చర్చలు జరిపి నిర్ణయించినట్లు హైదరాబాదు ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి. ఆర్. రావు పత్రికా విలేఖరులకు తెలిపారు.

ఆస్తి అప్పుల పంపకాలు, రోడ్డు రవాణా భవిష్యత్తులపైన కూడా నలుగురు ప్రధాన కార్యదర్శుల ముఖ్యాభిప్రాయం కుదిరిందని శ్రీ రావు చెప్పారు.

ఉద్యోగుల పంపకాలవల్ల ఏరాష్ట్రాలకు వెళ్ళినా వారి జీతాలను తగ్గించకూడదని కూడా నిర్ణయించారు.

ఈ నిర్ణయాలను కాబోయే రాష్ట్ర ప్రభుత్వాలూ, కేంద్ర ప్రభుత్వమూ ఇంకా ఆమోదించాలి. మే 15, 16 తేదీల్లో ఒక రోజు కన్నా ఈ కాబోయే రాష్ట్రాల ప్రతినిధులూ కేంద్ర ప్రభుత్వ అంతరంగికశాఖ ప్రతినిధి సమక్షంలో ఈ నిర్ణయాలపై తుది నిర్ణయం తీసుకుంటారు.

ఏకాభిప్రాయం

కాబోయే రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల సమావేశం సుహృద్భావంతో జరిగిందని శ్రీ రావు పత్రికా విలేఖరులతో చెప్పారు. కాబట్టి అన్ని అంశాలపైనా ఎటువంటి భేదాభిప్రాయాలూ లేకుండా నిర్ణయాలు చెయ్యగలిగారు.

జనాభా నిష్పత్తిపై ఉద్యోగులను పంచడంలో రాష్ట్రాల అవసరాలు, ఉద్యోగుల అభిరుచులు మొదలైనవన్నీ లెక్కలోకి తీసుకుంటారని శ్రీ రావు చెప్పారు.

ఎవరికీ ఉద్యోగాలుపోవు

ఎవరినీ ఉద్యోగంనుంచి తొలగించవలసిన అవసరం కలపడ్డంలేదని శ్రీ రావు చెప్పారు. అందరినీ కొత్త రాష్ట్రాల్లో ఇముడ్చవచ్చు నన్నారు.

సాధారణంగా ఉద్యోగుల మాతృభాషను బట్టే ముందు ఆయా రాష్ట్రాలకు నిర్ణయిస్తారు. ఈ ప్రకారం మూడు భాషా ప్రాంతాలకూ వెళ్ళకుండా మిగిలివారిని—అంటే ఉర్దూ మొదలైన భాషలవారిని — జనాభా నిష్పత్తి ప్రకారం పంచుతారు.

మొత్తం 96,991 మంది గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల్లో జాబాపు 60% తెలంగాణా, 25% మరాఠ్వాడా 15% కన్నడ ప్రాంతాలకు పంచుతారు. వీరిలో జాబాపు 88% ఉన్న ఉర్దూ ఉద్యోగుల్నీ మూడు ప్రాంతాలకీ జనాభాల నిష్పత్తినిబట్టే పంచుతారు.

భాషల వారీగా ఉద్యోగుల వివరాలిందే విధంగా ఉన్నాయి:

గెజిటెడ్ ఉద్యోగులు మొత్తం 2462 మంది-వీరిలో తెలుగు వారు 581 మరాఠీ 842 కన్నడ 216 ఉర్దూ-826 యితరులు 497.

నాన్ గెజిటెడ్ ఉద్యోగులు మొత్తం 94,545. వీరిలో తెలుగు 30,704 మరాఠీ 15,304 కన్నడం 6,710 ఉర్దూ 34,580 ఇతరులు 6,698.

ఇతరులు అంటే తమిళం, మళయాళం, ఇంగ్లీషు, గుజరాతీ, హిందీ మొదలైన భాషలు మాతృభాషగాగలవారు.

వీరందరూ గాక ఇంజినీరులు, శాస్త్రజ్ఞులు, వకీళ్లు మొత్తం 80 వేల మందిగా ఉన్నారు. వీరిని కూడా పై పద్ధతిలే పంచుతారు.

జీతాలు తగ్గవు

ఈ ప్రధాన కార్యదర్శుల చేసిన సూచనలో ముఖ్య నిర్ణయం ఏమటంటే ఏ రెవ్వరికీ ఇప్పుడు తీసుకుంటున్న జీతాలు తగ్గించరు.

ఆంధ్ర, మైసూరు రాష్ట్రాల ఉద్యోగుల కంటె హైదరాబాదు ఉద్యోగుల జీతాలు ఎక్కువ; జాబాపు బొంబాయి ఉద్యోగుల జీతాలతో సమానంగా ఉన్నాయి.

జిల్లా పరిషత్తులాంటివాటిలో పనిచేసేవారు తక్కువగానే మిగుల్తారు. సాధారణంగా జిల్లాలోపాటు, ఆ జిల్లాతోపాటు ఉద్యోగ బృందాలను ఏకమొత్తముగా ఆయారాష్ట్రాల్లో కలుపుతారని శ్రీ రావు చెప్పారు.

రైల్వేశాఖా మార్గాలో రెండోతరగతి రద్దు

న్యూఢిల్లీ, మే 1: రైళ్ళలో 'అ' తరగతి రెండోతరగతి రద్దు నిర్ణయం అమలుజరపడంలో మొదటి మెట్టుగా, కొన్ని శాఖా మార్గాల్లో జూలై 1 నుంచి రెండో తరగతి పెట్టెలు తీసేస్తారని రైల్వే మంత్రిత్వశాఖ ప్రకటించింది. ఈ పెట్టెల్ని రెండోతరగతి రద్దీ ఉన్న మిగతా మార్గాలకి పంపి, తక్కువ మార్గాల్లో ఈ మేరకి మూడోతరగతి పెట్టెలు అదనంగా వేస్తారు.

దాళవా పంటకు తోటలకు దెబ్బ

ఆంధ్రలో అనేకచోట్ల వర్షం

మద్రాసు, మే 1: రెండురోజుల గాలివానవల్ల, ఆంధ్రదేశంలో, ఆరోజు నష్టమేమీ లేకపోగా, అనేకచోట్ల పెద్దవర్షంపడి, దాళవరణం కాగా వల్లపడింది. నీటి ఎద్దడితో బాధపడుతున్న ప్రాంతాలలో, జనసామాన్యం సంతోషిస్తున్నారు.

జూలాల్లో కోకి కలలుగా చేసిన పంటనష్టం పెరు దెబ్బతిన్నది. మొత్తం మీద యీ వర్షం దాళవా పంటలకు, చాలా నష్టం కల్గించింది.

కాకినాడ్రిలో 3 దుక్కలు పడినింది. పొలాల్లో, పండ్ల తృప్తి, దానితోపాటు పెద్ద గాలివానడంచేత, పరిపంటకు మామిడితోటలకు కొంత నష్టం వాటిల్లింది.

కొత్తూరులో రెండురోజుల నిడదీసైన గాలి, కాస పడింది. ఈ గాలి వానవల్ల పుష్కర యాత్రికుల సదుపాయాల కృషికి కొంత అంతరాయం కల్గిస్తుంది.

మూడుచేరులో గ్రీ గాలి పిల్లుపుట్టి మూతిలో పిడుగుపడింది. కాని నష్టమేమీ సంభవించలేదు.

నగరిలో పోరుగాలితో 4 దుక్కల వర్షం పడినింది. చాలా చెట్లు, పడిపోయినవి. తూరిపాళ్ల కప్పులు చేతి కొట్టుకొని పోయినాయి.

యుంగుంటిలో 2 దుక్కల వర్షం పడింది. ఈ వర్షం, చెరకు పంటకు తీవ్ర నష్ట పెట్టవైనది ఉపకరించగలదు.

కంధం ప్రాంతంలో, పోరుగాలి జల్లులు తప్ప పెద్దవర్షం పడలేదు.

రాజంపేట తాలూకాలో, యీ గాలివాన చాలా ధ్వంసం చేసింది. చాలా గ్రామాలలో యిళ్ళ పైకప్పులు పోయినవి. మామిడితోటలకు విశేష నష్టం వాటిల్లింది. తక్కాల మడుగు రోడ్డుపైన చాలాగు అడుగుల నీరు పారింది. వర్షం కురిసినప్పుడుపోలిచెరువు రూపు మూసినందున, చెరువులోనికి నీళ్ళు పోలేదు. మరునాడు ఉదయం తెరచారు. చాలాగోపంగు నీళ్ళు చెరువుకు ఎక్కాయి.

ప్రణాళిక ఖర్చు తగ్గించకూడదని జాతీయాభివృద్ధి మండలి అభిప్రాయం

పదేళ్లలో నిరుద్యోగనిర్మూలనసాధ్యంకాకపోవచ్చు

కోస్తాకు 100 మైళ్ల పర్యంతం హక్కు

జనీవా, మే 1: సముద్రాధిపత్యం కల ప్రతి దేశంకూడా తన కోస్తాల నుంచి నూరు మైళ్ళవరకూ సముద్రంలోని మత్స్యజాతుల రక్షణకు బాధ్యత వహించాలని భారతదేశం సమితికి సంబంధించిన అంతర్జాతీయ శాసనసంఘానికి ప్రతిపాదించింది.

ఐక్యరాజ్యసమితి సమావేశం వాయిదా

న్యూయార్క్, మే 1: ఐక్యరాజ్యసమితి కర్పే సమావేశాన్ని సెప్టెంబరు 18 నుంచి నవంబరు 13 కు వాయిదా వేయటానికి సభ్యరాజ్యాలు అధిక సంఖ్యలో ఆమోదించాయి.

సమావేశం 6 న జరిగే, అమెరికా అధ్యక్షుడు ఎన్నికలకూలంగా సమితి సమావేశం కాబోదా కన్నది.

సిద్ధ సామగ్రి ధరలు పెరగకుండా ఉత్పత్తి పెరగాలని శ్రీ నెహ్రూ సూచన

న్యూఢిల్లీ, మే 1: ద్వితీయ పంచవర్ష ప్రణాళికకి ద్రవ్యం కూడబెట్టడం ఎంత కష్టమయినా సరే మొత్తం ఖర్చుని రు 4800 కోట్లకి తగ్గించకూడదని ప్రణాళికపై తుది నిర్ణయం చెయ్యడంకోసం చర్చ జరిపిన జాతీయాభివృద్ధి మండలి అభిప్రాయపడింది.

దేశ సంపద్వృద్ధికీ, ఉద్యోగ విస్తరణకీ, దేశస్వాతంత్ర్య సంరక్షణకీ పారిశ్రామికాభివృద్ధే ప్రాతిపదిక అనీ, అయితే ఈ పారిశ్రామికాభివృద్ధి ఫలించాలంటే, సబలైన ధరలలో దేశంలో ఆహారాది వ్యావసాయిక వస్తు సామగ్రి పుష్కలంగా లభ్యంకావడం అవసరం అని ప్రధాని శ్రీ నెహ్రూ ఈ మండలికి తమ అభిప్రాయం తెలిపారు. ఈ సందర్భంలో సమాజ వికాసకేంద్రాల కృషిపై పెద్ద ఆశపెట్టుకున్నట్లు శ్రీ నెహ్రూ తెలియజేశారు.

పార్లమెంటులో చర్చలు

పత్రికల్లో సరిగాపడే పద్ధతిపై బిల్లు

న్యూఢిల్లీ, మే 1: పార్లమెంటులో పాటు రాష్ట్ర శాసనసభల సభా కార్యకలాపాల ప్రకటనకు రక్షణ కోరుతూ శ్రీ కిశోర్ గాంధీ ప్రవేశపెట్టిన బిల్లుపై పరిశీలన సంఘం విచారణ జరిపి, పార్లమెంటు ఉభయ సభల కార్యక్రమాలకు మాత్రమే యీ బిల్లు వర్తించాలని సిఫార్సు చేశారు.

ఈ పరిశీలనసంఘం అధ్యక్షుడు శ్రీ కె. యస్. రాఘవాచారి తరఫున శ్రీ జి. యస్. అత్రేకర్, నివేదికను లోక్ సభకు సమర్పించారు.

తమ శాసనసభా కార్యకలాపాల ప్రకటనకు తగ్గ విధమైన రక్షణ లు కల్పించే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు విడిచి పెట్టాలని యీ సంఘం తెలియజేసింది. ఇలాంటి శాసనాలను వారే స్వయంగా తయారు చేసుకోవచ్చునని సూచించింది.

ఈ బిల్లు రాష్ట్ర శాసనసభల కార్యకలాపాలకు వర్తించకూడదని అధిక సంఖ్యాకులు ఆమోదించారు. నలుగురు సభ్యులు మాత్రం వీరి దృక్పథంతో ఏకీభవించలేదు.

1867, 1955 పత్రికలు, పుస్తకాల రిజిస్ట్రేషన్ చట్టాలకు అనుగుణంగా ఉంటేటట్లు యీ సంఘం 'వార్తా పత్రికలు' నిర్వచనాన్ని సవరించింది.

పశ్చిమాసియాలో సమితి కార్యదర్శి పని

సిరియా ఇజ్రేల్ మధ్య ఒప్పందం కుదర్చే ప్రయత్నం

జెరూసలెం, మే 1: పశ్చిమ ఆసియాలో పని ముగిసిందనుకొని, రోమకు పోదామనుకున్న సమితి కార్యదర్శి, శ్రీ హామర్ షెల్డు ఆ ప్రయాణాన్ని మానుకొని, డెమాస్కస్‌కు ప్రయాణం పెట్టుకున్నారు. ఈయన పశ్చిమ ఆసియాలో మరికొంతకాలం గడపాలనుకుంటున్నారు.

ఇవాళ ఈయన ఇజ్రేలీ వారితో మాట్లాడుతూ, తొర్దాన్ నది మీద ప్రాజెక్టు పనిని మానుకుంటే, యుద్ధ విరమణ పంథని సిరియా పాటిస్తుందని, అట్లా అని సిరియావారు తనకు చెప్పారని తెలియజేశారు.

సిరియా కురతులు ఇజ్రేల్ వారికి ఆశ్చర్యాన్ని కల్గిస్తున్నాయట. కరతులు లేకుండా ఇందుకు వారు ఆమోదిస్తారని వీరు అనుకున్నారట. సమితి కార్యదర్శి ఇజ్రేల్ ప్రధాని శ్రీ బెన్ గురియన్‌తోను, ఆయన విదేశాంగ మంత్రి శ్రీ షారెట్‌తోను మంతనాలు జరిపారు. లేపు సిరియాకు బయలుదేరే లోపుగా ఇంకోసారి మాట్లాడుతారు.

ఈ సమాలోచనలలో నిరుడు డిసెంబరులో గెలాలీ ప్రాంతంలో సిరియన్‌ల మీద ఇజ్రేలీ దాడులు, ఆ సందర్భంలో 51 మంది సిరియన్‌లు మరణించడం మొదలైన సంఘటనల ప్రసక్తి వచ్చింది.

తటస్థంగా గాజాప్రాంతంలో సమితి పర్యవేక్షక స్థావరాలను నెలకొల్పడానికి ఇజ్రేల్, ఈజిప్టులు రెండూ అమోదించాయి. ఈ స్థావరాలలో సమితి గస్తీలు తుంటారు. సరిహద్దుల్లో గస్తీ పనులు చేస్తారు. అయితే ఈ ఒప్పందం తాత్కాలికమైనదేనని, డిసెంబరు 31 దాకానే అమలులో వుంటుందని ఇజ్రేల్ వారు అంటున్నారు. కాని సమితి ప్రకటనలో ఈ గడువులు ఏమీ లేవు.

రైలును ఆపబోయి నలుగురి మరణం

మాంఘీర్ జిల్లాలో దుస్సంఘటన

పాట్నా, మే 2: మాంఘీర్ జిల్లా బమిర్జీ స్టేషన్‌లో ప్రయాణీకులకు కొన్ని వసతులను ఏర్పాటుచేయాలని కోరుతూ కొంతమంది స్టేషన్ వద్ద గుమిగూడి, రైలును ఆపబోయేసరికి నలుగురు మరణించారు.

దిల్లీ వైపే తుఫాన్ ఎక్స్‌ప్రెస్ స్టేషన్ దగ్గిరపించింది ఈ జనసమూహం రైలును ఆపే ఉద్దేశంతో పట్టాలమీదికి నూకారు. నలుగురు మరణించారు.

పశ్చిమాసియాలో దేశంలో నిరుద్యోగం నిర్వృత్తి నిర్మూలింపబడగలదని ఇదివరలో నమ్మినంతగా ఇప్పుడు నమ్మడం కష్టం అని శ్రీ నెహ్రూ అన్నారు.

కర్పల సమయంలో హైదరాబాద్ మైసూరు మొదలైన కొన్ని రాష్ట్రాల ముఖ్య మంత్రులు అభివృద్ధి కార్యక్రమాలను ఆయా ప్రాంతాల అవసరాలను బట్టి సమన్వయపరిచేలో నిర్బంధక కలసిన అవసరం గుర్తించాలన్నారు.

జాతీయాభివృద్ధి సలహా సంఘం సమావేశానికి కేంద్ర మంత్రిమండలి, కేంద్ర ప్రణాళికా సంఘ సభ్యులు, రాష్ట్రాల ముఖ్య మంత్రులు, ప్రణాళికా శాఖల మంత్రులు హాజరైనారు.

ఈసమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో వీలైనంత శీఘ్రంగా దేశంలో పరిశ్రమాభివృద్ధి సాధించడమే ప్రాథమికలక్ష్యం అన్నారు.

పరిశ్రమలు వృద్ధికావాలే దేశంలో సంపద వృద్ధి, వృత్తి ఉద్యోగాల విస్తరణ, దేశస్వాతంత్ర్య సంరక్షణలలో పురోభివృద్ధికి అవకాశం లేదని శ్రీ నెహ్రూ అన్నారు.

అయితే ఆహార వస్తుసంపద వృద్ధి కూడా అతి ప్రధానమే అన్నారు. మొదటి ప్రణాళికలో మూడిరట రెండో ప్రణాళికలో కూడా ఆహార వస్తూత్పత్తి వృద్ధికి ప్రాధాన్యం ఇవ్వక తప్పదు.

ఒకవిధంగా చూస్తే రెండో ప్రణాళిక అంతా ధరలు పెరిగిపోకుండా ఆహారసామగ్రి లభ్యం కావడంపైన ఆధారపడిఉంటుందని చెప్పాలన్నారు. ఆహారం కొరతై, ధరలు పెరగడం మొదలెడితే, మన ప్రణాళిక అంతా భగ్నమైపోతుంది.

ఇప్పుడు ఆహార సామగ్రి కొరత లేదు

భారతదేశంలో ఇప్పుడు ఆహార సామగ్రి బాగా కొరతగా ఉన్నట్లు ఇటీవల కథలు వార్తలు కనపడుతున్నాయి. ఇది నిజం కాదని శ్రీ నెహ్రూ చెప్పారు. ప్రస్తుతం మన దేశం కొంత ఆహారసామగ్రి విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న మాట

2 వ పేజీ 3 వ కాలం మాదుకు

కార్మికవివాదాల పరిష్కారసంస్థలు

రెండు పక్షాల ప్రతినిధులతో ఏర్పాటుచేయాలని శ్రీ గిరిసూచన

బొంబాయి, మే 1: ప్రతి పరిశ్రమలోనూ యజమానులు, కార్మికుల ప్రతినిధులతో సంయుక్త సంస్థలను స్థాపించి కార్మిక సమస్యలను వివాదాలను పరిష్కరించవలయని పూర్వ భారతకార్మికమంత్రి శ్రీ వి. వి. గిరి బొంబాయి మైమూనికోద్యోగసంఘ రజతోత్సవ వార్షిక సమావేశం ప్రారంభిస్తూ ఒక సూచన చేశారు.

ఈ సంస్థల నిర్ణయాలు పంటచే సక్రమంగా అమలు జరిగేవిధంగా, ప్రభుత్వం చూడాలన్నారు.

ఉద్యోగసంఘాలు పరాయి జాయకత్వం విడిచిపెట్టి తమలోనే జాయకవర్గం ఏర్పరచుకోవాలనీ, స్వయంగా కార్మిక సంఘోద్యమం బలపర్చుకోవాలనీ సలహా ఇచ్చారు.

మైమునికోద్యోగులకోసం ప్రత్యేక వేతన నిర్ణయసంఘాన్ని నియమించడం సాధ్యంకాదని కేంద్ర రవాణామంత్రి శ్రీ రాజ్ బహదూర్ ఈ సమావేశంలో చెప్పారు. ప్రభుత్వోద్యోగుల్ని రాజకీయాల్లో పాల్గొనవిస్తే పరిపాలనాంగం భగ్నమై పోతుందన్నారు.

పీరాన్ రాజ్యాంగం త్రోసివేత

బ్యూనస్ ఆయిస్, మే 1: అర్జెంటీనాకు 1949 లో మాజీ అధ్యక్షుడు జాన్ పీరన్ రూపొందించిన రాజ్యాంగాన్ని త్రోసివేసి 1853 నాటి అతివాద (లిబరల్) రాజ్యాంగాన్ని చేపట్టింది.

తన ప్రభుత్వం, ఏడుమాసాలకిందట పీరాన్‌ను పదభ్రష్టునిచేసిన విప్లవ సిద్ధాంతాలనే అనుసరిస్తున్నదనీ, న్యాయపరిపాలనను, స్వేచ్ఛనూ తిరిగి ప్రతిష్ఠించటానికి కృషి సాగిస్తున్నదనీ అధ్యక్షుడు శ్రీ అరంబురూ తెలియజేశారు.

తుపానులో కాళంగిమల్లిమడుగు కట్టడాలు కొట్టుకుపోయాయా?

ముడిపట్టుమాత్రమే దిగుమతి

న్యూఢిల్లీ, మే 1: కేంద్ర 'పట్టు' అభివృద్ధి సంఘంద్వారా ముడిపట్టును మాత్రం దిగుమతిచేసుకునే విధానాన్ని కొనసాగించాలని యీ సంఘం, 1955 వార్షికనివేదికలో ఒక విజ్ఞప్తిచేసింది.

'ఈ విధానంవల్ల దేశంలో పట్టు ధరలు స్థిరపడటంతోపాటు పట్టుపురుగులను పెంచేవారికీ, కుటీర పారిశ్రామికులకూ దక్కవి ప్రతిఫలం ముట్టజెప్పటానికి వీలుకలిగిందని నివేదిక తెలియజేసింది.

స్వర్ణముఖి పొంగి నానాభీభత్సం

కాళహస్తి, మే 1: రెండురోజుల గాలివాన ఫలితంగా కాళంగి ప్రాజెక్టు నిర్మిస్తున్న నదీభాగంలోని కాంక్రీటు నిర్మాణం వరదల పాలైపోయి 50 వేలు నష్టం వాటిల్లినదని అధికారుల అంచనా.

మల్లి మడుగు ప్రాజెక్టుకట్ట కొట్టుకొని పోయినట్లు తెలిసింది. ఈ కట్ట పూర్తిగా కొట్టుకొని పోయినవార్త నిజమైనట్లయితే నష్టం రు. 2 లక్షలకు తక్కువ వుండదని చెప్పవచ్చు ఈ గాలివానవల్ల పైర్లు చేతికి రాకుండా పోయినట్లే.

ఏప్రిల్ 29 ఉదయం లగాయతూ పాయంత్రం వరకూ, పంథభృష్టితో పాటి నవిరీతమైన గాలి ఉండడంచేత, కాళహస్తి పట్టణం లోనూ, తుట్టు ప్రక్కల అనేక గ్రామాలలో, తూరిండ్లు, కేపుల పెడ్లు నేలమట్టమైనాయి. తిరతరాల నాటి పెద్దభృక్షాలు మూకటి ప్రేళ్లతో పెల్లగిలి, రోడ్లపై అడ్డంగా పడిపోయినవి. తంతిరపాలా సౌకర్యాలు రైళ్లు, బస్సుల రాకపోకలు, నిచ్చిన్నమైనవి. 30 వ తేదీ పాయంత్రంకాకా రైళ్లు లేవు. బస్సులు తడ కాళహస్తి మధ్య మి కైరం డ్రిగ మార్గములలో నే నిలచిపోయాయి.

29 వ విద్యుద్ఘాతి తూ తి గా అరిపోవడంచేత, పట్టణం యావత్తు అంధకారంలో మునిగిపోయినది.

స్వర్ణముఖీనది రెండు ఒడ్లు ఒరిసి పారింది. ప్రజలు అతి కష్టంమీద కంటెపాటి అకలను కేరుకోగలిగారు.

(మిగతా 3.)

సూళ్లూరుపేట గూడూరు తాలూకాల్లో తుపానుసష్టం

సూళ్లూరుపేట, మే 2: సూళ్లూరుపేట, గూడూరు తాలూకాలలో తుపానువలన విపరీత నష్టం కలిగిందని ఆంధ్ర దక్షిణ పరిహారు రక్షణ సంఘాధ్యక్షుడు శ్రీ ఈశ్వరదాస చేలుగోపాలరెడ్డి తెలియజేస్తున్నారు.

వీరు ఇలా ప్రకటించారు: ఏప్రిల్ 28, 29 తేదీలలో వీచిన తుపాను వలన ఈ ప్రాంతపు ప్రజలు ముఖ్యంగా శ్రీహరికోట, చేజాడు, యిరకం మున్నగు దీవుల గ్రామాలు, సముద్రతీరాన, బకింహాం కాలవ తీరాన, ఉన్న గ్రామాలు విపరీత పట్టానికి గురిఅయినాయి. తడ, చేజాడు, శ్రీహరికోట, యిరకం, పాటంచేడు గ్రామాలలో హరిజనులు, యాదాదులు, చెప్పలు మున్నగు విదలయిన్నూ, గుడిసెలు, చేలమట్టమయినవి. చెప్పటాని కలవికాని కష్టాలతోపైపున్నారు. ఆహారపదార్థాలు నీటిపాలైనవి. ఇతర వస్తు సామగ్రులు సురక్షిత ప్రాంతాలనుంచి తెచ్చుకోవాలంటే రవాణాదారి వసతులు పూర్తిగాలేవు. ఈ ప్రదేశంలో నివసించువారిలో మాదిగ 75 మంది పైగా, వీదలకు హరిజనులు, యాదాదులు, చెప్పలు.

ఈతాలూకాలలో సుమారు 55 చేల

2వ పేజీ 5 వ కాలం మాదుకు

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్

ప్రధానకార్యాలయం.మచిలీపట్నం

ప్రకటన

ఈ బ్యాంకుయొక్క సబ్ ఆఫీసు తూర్పు గోదావరి జిల్లా అనపర్తిలో 2-5-1956 బుధవారము తోజాన తెరవబడినది.

ఈ ఆఫీసువందు అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారము జరుపబడును.

ఏలేశ్వరపు రామచంద్రమూర్తి, ఎం.ఎ., బి.ఎల్ ఐ.ఎ.ఎ.ఎ., 2-5-56. జనరల్ మేనేజరు.

దక్షిణ రైల్వే నోటీసు

గోదావరి, కొవ్వూరు, రాజమండ్రి రైల్వే స్టేషనులవద్ద గోదావరి పుష్కర ఉత్సవాల సందర్భంగా ప్రయాణీకుల రద్దీ చాలా హెచ్చుగా ఉండ గలదు గనుక, తూ స్టేషనులవద్ద 8-5-56 నుండి 14-5-56 వరకూ, మరియు 22-5-56 నుండి 2-6-56 వరకూ (మొదటి, చివర రోజులతో కలిపి) ప్లాట్ ఫారమ్ టికెట్టుల జారీ చేయుటం నిలిపి వేయబడు నుండి.

చీఫ్ కమర్షియల్ మేనేజర్ సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్.

పేటెంటు నోటీసు

గుంటూరు మునిసిపాలిటీ

గుంటూరుజిల్లా చేబ్రోలు గ్రామములో సర్వే నెం. 478 పట్టా నెంబరు డి॥ నెం॥ 406-5 కలిగిన యు, 0-74 సెంట్లు స్థిరం గల గుంటూరు మునిసిపాలిటీకి చెందిన మూగానీ భూమిని చేబ్రోలు గ్రామములో గ్రామకంఠానికి కూడదిన్న శ్రీ మునిపల్లి కమిషనరు గారిచే కొని, వారిచే అనుమతింపబడిన వారిచే నూడు సంవత్సరములకు కవులు కొనుగోలే కొరకు గా 7-5-56వ తేదీ పోయినారము రోజున ఉదయం 10 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును. దీనికి సంబంధించిన రూల్సు గైడులు మి. 9-3-56వ తేదీ గల గుంటూరుజిల్లా గెజెటులో ప్రచురింపబడెను. గెజెటు కాపీని శ్రీ కమిషనరు గారిని విభక్త పూర్వకముగా అడిగి తెప్పించు కొనవచ్చును.

టి. కనకలింగం, కమిషనరు, మునిసిపల్ ఆఫీసు, గుంటూరు.

పేటెంటు నోటీసు

పంచాయతీ ఆఫీసు, ద్వారపూడి తూర్పుగోదావరి జిల్లా.

నీలు చేసిన పెండర్లు, ఆఫీసు వారింగు మూసుల పట్టులు చేయుటకునూ, పరింగు చేయుటకునూ 14-5-56 తేదీ సా. 5 గంటల వరకు తీసుకొనబడును. వివరములు ఆఫీసులో తెల్పుబడు తున్నవి.

డిపాజిట్టు రు. 50/-లు

వి. కోటేశ్వరరావు, ఎగ్జిక్యూటివు ఆఫీసరు. ద్వారపూడి, 30-4-56.

వ్యవసాయశాఖ - ఆంధ్రా స్టేట్ అగ్రికల్చరల్ కాలేజీ, బాపట్ల.

బాపట్ల వ్యవసాయకళాశాల, ఆంధ్ర యూనివర్శిటీ బి. ఎస్‌సి. (అగ్రి) మొదటి సంవత్సరపు డిగ్రీ కోర్సుకు గాను 2 వ జూలై, 1956 తేదీనాడు తెరువబడును.

ప్రవేశమునకు ఉద్దేశించిన అన్ని దరఖాస్తులు నిర్ణయించిన ఫారములో నుండి, 10-6-56 తేదీకి, లేదా అ తేదీలోగా ప్రిన్సిపాల్, అగ్రికల్చరల్ కాలేజీ, బాపట్లకు చేరి తీరాలి. మరి వర్తమద్వారా రు 1-4-0 పంపి, దరఖాస్తు ఫారాలు, ప్రాస్పెక్టస్ పొందవలెను.

డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫిషరీస్, ఆంధ్రస్టేట్, మద్రాసు.

దక్షిణ రైల్వే, నోటీసు

ఎయిర్ - కండిషన్డ్ తరగతి ప్రయాణీకులయొక్క అటెండెంట్లు.

ప్రతి ఒక ఎయిర్ - కండిషన్డ్ తరగతి ప్రయాణీకుడు ఇద్దరు (పరివారములను) అటెండెంట్లను III వ తరగతి టార్జీలు చెల్లించి తీసుకుపోవచ్చు మెయిల్, లేదా ఎక్స్‌ప్రెస్ లేదా సాధారణ ఆయా పరిస్థితులనుబట్టి). వీరికి ఏర్పాటై ఉన్న చోటల్లా, అటెండెంటులు, అటెండెంటులు పెట్టెలో ప్రయాణం చేయగలరు. అటెండెంట్లకు వేరే పెట్టెలు కేటాయించని పందర్భాలలో, 8 వ తరగతి ప్రయాణీకులకు ఏర్పాటైన మామూలు మూడవ తరగతి పెట్టెలలో వారు ప్రయాణం చేయవలెను. ఎయిర్ - కండిషన్డ్ కోచ్‌లో వారు ప్రయాణం చేయరాదు.

ఎయిర్ - కండిషన్డ్ తరగతి టిక్కెట్లు కల్గిన, 3 ఏళ్ళ పైబడిన, 12 ఏళ్ళలోపు వయసుగల పిల్లలను మాత్రమే అటెండెంటులు, దానితర్వాత తరగతి టార్జీ అనగా మొదటి తరగతి టార్జీ చెల్లించిన,పిల్లలతో అదేపెట్టెలో ఒక్క అటెండెంటు మాత్రమే తిరిగి ఏ టార్జీతో ప్రయాణంచేయ వీలవుతుంది; అట్టి అటెండెంటు, ఆ తరగతి టార్జీ చెల్లించిన ఒక ప్రయాణీకునికి కాకుండా, కాని ఒక (పడక) రిజర్వు చేయబడటానికి వీలు లేదు.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

కొత్త క్రయవిక్రయ సంఘాలు

ఈ నెలలో ముఖ్య సమావేశం

మద్రాసు, మే 2: ఆంధ్రరాష్ట్రంలోని మార్కెట్ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శుల సమావేశం ఈ నెలలో జరపాలని నిర్ణయించారు.

వ్యవసాయ మంత్రి శ్రీ కందుల ఓబులరెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. వాణిజ్యపు పంటల చట్టం నియమాల అమలును సమీక్షించి మార్కెట్ సంఘాల ఆదాయాన్ని అభివృద్ధి పరచటానికి అనుసరించ వలసిన పద్ధతులను యీ సమావేశంలో ఆలోచిస్తారు.

ఒక కార్యక్రమం ప్రకారం ప్రతి జిల్లాలో కనీసం ముఖ్యమైన వ్యాపార కేంద్రాలలో క్రయ విక్రయ శాలల సంఖ్యను వృద్ధి పరచడానికి పథకం తయారు చేస్తారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో మార్కెటింగ్ సదుపాయాల వృద్ధిపరచే నిమిత్తం వ్యవసాయ శాఖకు దాదాపు రూ 20 లక్షలు కేటాయించారు. మార్కెట్టు సంఘాలలోను ప్రధాన కార్యాలయాలలోను కిట్టుందిని ఎక్కువ చేయటానికి వ్యాపార వస్తువులు కలుగజేయటానికి యీ మొత్తంలో కొంత వినియోగ మౌతుంది. ఈ కేంద్రాలకు సంబంధించిన ఉద్యోగులు వ్యాపార కేంద్రాలలో ఆయా పదార్థాల ధరలు, వాటి పోకడలను గమనిస్తూ వెల్లడు, ఉల్లిపాయలు ధాన్యాలు మొదలైన పదార్థాల ఎగుమతి దిగుమతుల వివరాలను సేకరించి వివరిస్తూ ఉంటారు.

ప్రస్తుతం జాతీయపు పంటల చట్టం క్రింద కర్నూలు, తూర్పుగోదావరి, కృష్ణా,అనంతపురం-గుంటూరు జిల్లాలో ర సంఘాలు పని చేస్తున్నాయి. ఇటీవల నెల్లూరు జిల్లా మినహా యితర రా జిల్లాలలో యీ సంఘాలను స్థాపించటానికి ప్రభుత్వం ఉత్తరువు చేసింది. ఈ కొత్త మార్కెట్టు సంఘాలను యీ నెలలోగా స్థాపిస్తారని తెలుస్తున్నది. ప్రస్తుతం వ్యవహరిస్తున్న అయిదు సంఘాలకు యీ రెండు లక్షలు అదాయం వస్తోంది.

ఆయుర్వేద పరిశోధన

రూ. 50 లక్షలతో కేరళలో కేంద్రం

మద్రాసు,మే3:ఆయుర్వేదవైద్యాన్ని అభివృద్ధిపరచేనిమిత్తం కేరళ రాష్ట్రంలో ఒకపరిశోధన కేంద్రాన్ని నెలకొల్పుతారు. ఈ పథకానికి 50 లక్షలరూపాయలకు చిలుకు ఖర్చవుతుంది.

తిరువాంకూరు ఆయుర్వేద కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ అనంత లక్ష్మీపతి యీ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

ఆయుర్వేదాన్ని శాస్త్రీయపద్ధతులలో అభివృద్ధిపరచటానికి కేరళలో అవకాశాలు అధికంగా ఉన్నాయని శ్రీ లక్ష్మీపతి తెలియజేశారు. అక్కడి అరణ్యాలలో ఓషధులు విశేషంగా లభ్యమౌతాయనీ, ప్రసిద్ధికెక్కిన ఆయుర్వేదవైద్యులకు కేరళ పెట్టినపేరని వీరి పారంపర్య అభిజ్ఞ భగ్నంకాలేదనీ కొబట్టి కేరళలో కేంద్రస్థాపన లాభదాయకమనీ వీరన్నారు.

శ్రీ లక్ష్మీపతి త్వరలో డిల్లీ వస్తారు.

గంగరపర్రు

శ్రీ కొండయ్యమ్మ గ్రంథాలయానికి ఈ కింది కొత్తపాలకవర్గం ఎన్నికైనారు.అధ్యక్షుడు-శ్రీ మంతెన అప్పలరాజు, కార్యదర్శి-శ్రీ మంగిపూడి లక్ష్మీపతి, కోశాధ్యక్షుడు-శ్రీ మంతెన వెంకటరామరాజు, కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు వైరాజు సత్యనారాయణరాజు, నేరిదర్లకొండరాజు, ముదునూరి రామరాజు, పెరుమళ్ళ మంజేశ్వరరావు పెన్మెత్స వీరుమల రాజు, జి. కనకంగారలు.

శ్రీకాకుళం

శ్రీకాకుళం గోపాత్యాగి నిరోధక సమితి సర్వ సభ్య సమావేశం పండితి ఈశ్వర సత్యనారాయణ కర్మ అధ్యక్షతన జరిగింది. సమితి ఉపాధ్యక్షుడుగా శ్రీ జమ్మి కామేశ్వరరావు, కార్యదర్శిగా శ్రీ కడియాల వెంకటరమణ ఎన్నికైనారు.

పెండరు నోటీసు

పంచాయతీ ఆఫీసు, ద్వారపూడి తూర్పుగోదావరి జిల్లా.

నీలు చేసిన పెండర్లు, యీ క్రింది పామానులు పట్టు యీ చేయుటకు తి 14-5-56 తేదీ సాయంత్రం 5 గం॥ వరకు తీసుకొనబడును వివరములు ఆఫీసులో తెలుసుకొన వచ్చును.

(1) రెండుచక్రముల సైట్ పాయిల్ బండి చేతితో లాగునది డి. రు 20/-లు

(2) ము రి కి పీట లాగుబండి ఒక ఎద్దుతో లాగునది డి. రు 50/-లు

(3) సైటుపాయిల్ డబ్బాలు మూతలతో సహా డి రు. 10/-లు

వి. కోటేశ్వరరావు, ఎగ్జిక్యూటివు ఆఫీసరు. ద్వారపూడి, 30-4-56.

జాతీయ అభివృద్ధి మండలిలో శ్రీ నెహ్రూ ప్రసంగం

1 వ పేజీ 3 వ కాలం తరువాయి

నిజమే. కాని మూతాత్తుగా కొరతేదో ఏర్పడిందనీ, అది మనం ముందు తెలుసుకోలేకపోయామనేమాట నిజంకాదు. దేశంలో నిలవలు చేర్చుకోడం కోసం దిగుమతులు చేసుకుంటున్నాము. ముందు ముందు చాలినంత ఆహార సామగ్రి దేశంలోనే ఉత్పత్తి చేసుకుని, సబుబుగా - అంటే కర్షకులకు వస్తం సంధి విధించేటంత తక్కువగా కాకుండా మిగతా సామగ్రి ధరల్ని పెంచేవిధంగా ఆహారం ధరలు మరీ పెరగకుండా ఒక సమాన ప్రమాణంలో నిరపాయ విషయంలో జాగ్రత్త పడక తప్పదు.

సమాజ వికాస కేంద్రాలు

ఈ సందర్భంలో శ్రీ నెహ్రూ సమాజవికాస కేంద్రాలు ఇంతవరకూ సాధించిన అభివృద్ధిని ప్రశంసించి, వీనివల్ల సాధించగల విస్తృతాత్మక పరిణామాలను ఉత్తమ ఫలితాలను వివరించారు. ఈ కేంద్రాలపై ఎంతో ఆశ పెట్టుకున్నట్లు శ్రీ నెహ్రూ చెప్పారు. ఈ కేంద్రాలను రెండో ప్రణాళిక కాలంలో జాతీయ దేశమంతటికీ, అన్ని గ్రామాలకూ విస్తరింపచెయ్యడానికి ఏర్పాటుచేస్తున్నారని చెప్పారు.

ఇది అనేకవిధాలైన వికాసం అభివృద్ధి సాధించాయి. అయితే, ఇప్పుడు వీనిని ముఖ్యంగా ఆహారాభివృద్ధికి వినియోగించడం అవసరం అన్నారు. అసలు వస్తూత్పత్తివృద్ధే యీ వికాస కేంద్రాల పరమార్థమయం అన్నారు. అధ్యక్షతోనూ ఇంతవరకూ అవి సాధించిన వృద్ధి తమకు ఆహ్లాదంకలిగించిందన్నారు.

పారిశ్రామిక తీర్మానం

కొత్తగా ప్రభుత్వం విడిదిపరించిన పారిశ్రామిక తీర్మానం పూర్వాన్నుభవాన్ని బట్టీ, ఇటీవల చేసిన నిర్ణయాలను బట్టీ సహజంగా యూహించిందని శ్రీ నెహ్రూ చెప్పారు. ప్రణాళికలో పారిశ్రామికాభివృద్ధికి ఈ తీర్మానం ప్రకారమే కృషి చెయ్యగలరని చెప్పారు.

దేశాన్ని పారిశ్రామికంగా వృద్ధి పరచాలని నిశ్చయించుకున్న తరవాతే, ముందుగా దానికి అవసరమైన పెద్ద పుణాదులు నిర్మించాలి. భారీపరిశ్రమలకే పునాది నిర్మించనిదే, పారిశ్రామికాభివృద్ధి నిలవదు. ఈ పునాదికి భారీ పరిశ్రమలు ఉక్కు ఇనుములు, యంత్ర పరికర నిర్మాణపరిశ్రమలంటివి ప్రధానాంగాలు. వీనిలోనుంచి పరిశ్రమలు పెరుగుతాయని శ్రీ నెహ్రూ అన్నారు.

నిరుద్యోగ సమస్యని మరింత స్పష్టంగా పరిష్కరించడానికి యోచించ దగిన పద్ధతి వస్తుందనీ, అప్పుడా కృషి మరింత చురుగ్గా సాగవచ్చునని నమ్ముతున్నట్లు శ్రీ నెహ్రూ అన్నారు. నిజానికి ఈ ప్రణాళిక ఉద్దేశం అభివృద్ధి గమనమే గాని క్రమబద్ధం చెయ్యడమే అన్నారు.

విదేశీ ద్రవ్య సహాయం

ప్రణాళిక ఖర్చు అవసరమైన ద్రవ్యం చాలినంత లభించకపోతే పరిస్థితి సమస్యగా ఉంది. ముఖ్యంగా విదేశీద్రవ్యం వచ్చించి తెచ్చుకోవలసిన సామగ్రి తీరా కావలసినంత తెచ్చుకోలేని పరిస్థితి సంభవించవచ్చు. ఇది క్లిష్టమైన అంశమే. అయితే, మనం విదేశాల సహాయంపైన అంటే ఆధారపడని విధంగా ప్రణాళిక తయారు చేసుకోవాలి విదేశాల సహాయం లేకపోతే ఇది సాగించలేం అనకోడం మన మనస్సులో మంచిదికాదు కార్యసాధన దృష్ట్యా అది తప్పుకూడా. మళ్ళీ అంతేకాదు చేత మన కెవ్వరూ సహాయంరాదు అన్నట్లు పైకి కనపడకూడదు

ప్రణాళికా రచనలో విశిష్టత

జాతి జీవనగతి పరిణామం నిత్యమైనదే, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి కూడా నిత్య పరిణామశీలమైనదని శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రణాళికలో వ్యవహరిస్తున్న కొద్దీ మన కేన సమస్యల పరిష్కారానికి అనువుగా స్వయంకృషివల్లే ఈ ప్రణాళికల కొక విశిష్టస్వరూపం ఏర్పడుతోందే కాని, మనం ఇతర దేశాల సమస్యల ఆధారంపై ఇతర దేశాల అనుసరించిన ప్రణాళికలను మనంఅనుకరించడం లేదు. ప్రణాళికారచన విషయంలో ఇతర దేశాల అనుభవాల ప్రయోజనం పొందడానికి ఆ దేశాల నిపుణులను సంప్రదిస్తూనే ఉన్నాము. ఈ సంప్రదింపులు సహాయకారి కాకపోలేదు. కాని మనం క్రమేణా మన సంపద వస్తువులపైనే మరింతగా ఆధారపడుతున్నాం. మన సుధాసంపదపైనే కూడా ఆధారపడుతున్నాం.

నిత్య నూతనం

ద్వితీయ ప్రణాళిక చిత్తు ప్రతిని ప్రచురించిన అనంతరం, మళ్ళీ చర్చలు జరిగాయి. కొత్త అంశాలు గమనించదగినవి గోచరించాయి. ఎందరో ఎంతో విశేషంపరిశ్రమచేయగా తయారయిందీ ప్రణాళిక. కాని చర్చించి నప్పుడల్లా ఇందులో కొత్త అంశాలు, కొత్త సమస్యలు ఉత్పన్నమౌతున్నాయి. కొత్త భావాలు, కొత్త విమర్శలు వస్తున్నాయి. అందువల్ల దీన్ని ఇదమిత్థంగా ఫలాని రోజున నిర్ణయించామని చెప్పడం కష్టమైపోతుందని శ్రీ నెహ్రూ అన్నారు, ఎప్పటికప్పుడు కొనుచేసి సవరణలు చేస్తున్నారని చెప్పారు. అందువల్లనే చివరికి అవసరాన్నిబట్టి ఎప్పటికప్పుడు మార్పులు చేర్పులకు అనువుగా దీన్ని రచించడం జరిగింది.

కేవలం వాగాడంబరం, సిద్ధాంత ప్రగల్భాల రోజులు గడిచిపోయాయని శ్రీ నెహ్రూ అన్నారు. అయితే ప్రాథమిక సిద్ధాంత దృష్టి ఒకటి లేకపోలేదన్నారు. కాని శుద్ధ తత్వాలను అంటిపెట్టుకోకుండా వాస్తవికదృష్టితో మన వస్తువుల పరిష్కారం ప్రధానంగా పరిగణిస్తున్నారని చెప్పారు. దీనికి పూర్వానుభవం ఎంతైనా తోడ్పడిందన్నారు

ప్రణాళికా విధానాన్ని పరిశీలిస్తున్నకొద్దీ మరింత క్లిష్టంగా, విచిత్రంగా విభ్రమం కలిగిస్తోందన్నారు. అడుగడుగునా కొత్త సమస్య లుత్పన్నమౌతున్నాయి. అని ఉత్పన్నమైనకొద్దీ పరిష్కరించదగలమనే ఆత్మ విశ్వాసం బలపడుతోంది. ఈ ఆత్మ విశ్వాసానికి మన ప్రజలపట్లనూ విశ్వాసమే ఆధారం అన్నారు. ప్రజలిని పాల్గొనగలరనే నమ్మకం కాబట్టే బలపడుతోందన్నారు.

ఖర్చు మొత్తం తగ్గకూడదు

శ్రీ నెహ్రూ ప్రసంగం తరవాత జరిగిన జాతీయాభివృద్ధిమండలి చర్చల్లో, దాదాపు అందరికీ ప్రణాళిక ఖర్చు మొత్తం రు 4800 కోట్లకి తగ్గకూడదనే అభిప్రాయం ప్రబలంగా కనపడింది.

పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమాల ఫలితాలంటే ఆహారసామగ్రి పుష్కలంగా ఉత్పత్తికావాలనీ ధరలు సమప్రమాణంలో స్థిరపడ్డం అవసరమనీ ముఖ్యమంత్రులలో చాలమంది శ్రీ నెహ్రూతో ఏకీభవించారని తెలుస్తోంది.

ఆహార వస్తు సామగ్రి ఉత్పత్తి మొదటి అందజాబేసిన కోటిటన్నుల కంటె ఇంకా ఎక్కువే వృద్ధికావాలని పలువురు అభిప్రాయపడ్డారట. జాతీయ వికాస కేంద్రాల కృషి ఆహారసామగ్రి ఉత్పత్తివృద్ధికే అధికంగా వినియోగపడాలని పలువురి అభిప్రాయం.

ప్రణాళిక లక్ష్యాలను, కార్యక్రమాలలో ఏవి ముందు ఏవి తరవాతి అనే అంశాలను జాతీయమండలి ఇవాళ చర్చించింది. పరిపాలనాశాఖల సమస్యలు, ఆహారవస్తువృద్ధి చర్చించారు. రేపు భూమిశిస్తు పంపకరణలు, సమాజ వికాసకేంద్రాలు, సహకార వ్యవస్థపై చర్చిస్తారు.

కార్యక్రమ నిర్వహణలో ఖర్చుల్లో పొదుపు సమర్థనిర్వహణలు సాధించడం కోసం జాతీయమండలి ఆధ్వర్యంలో ఒక సంఘం నియమించే విషయం ఇవాళ ఆలోచించారు.

రు. 4800 కోట్లలో రు. 400 కోటు ద్రవ్యాలూపాన్ని కేంద్రప్రభుత్వమూ, రాష్ట్రాలూ అదనపుపన్నులు విధించీనూ, ఋణప్రత్రాలు, పొదుపుపత్రాల ద్వారానూ భర్తీచేయాలని జాతీయ మండలిలో అనేకులు అభిప్రాయపడినట్లు తెలుస్తోంది.

ఖర్చు భర్తీకి రు. 1200 స్తోమతులేని నోట్లముద్రణావసరం, ఇటీవల బియ్యం మొదలైన ప్రజాపరిపక్షపు వస్తువులధరల పెరుగుదలపై చర్చజరిగింది మొదటి ప్రణాళిక అయిపోయేటప్పటికి అదనంగా నోట్లు అచ్చు వేసిన కారణంవల్ల ఇప్పుడు ధరలు పెరగకేదని భావిస్తున్నారట. అయితే పరిస్థితులు జాగ్రత్తగా గమనిస్తూ ఆహారవస్తువుల ధరలను అదుపులో ఉంచడం అవసరం అని జాతీయమండలి నిర్ణయించిందట.

ఆహారానికి కొత్త అంచనాలు

ఆహార సామగ్రి ఉత్పత్తి వృద్ధి అనుకున్నంతకంటె పెందడానికి రాష్ట్రాలను సంప్రదించి కొత్త అంచనాలు నిర్ణయించాలని తీర్మానించారట. ఇది అంతా రెండో ప్రణాళికను ప్రచురించిన మీదటే జరుగుతుంది. ఏటేటా ఏదాది అంచనాలు మించడానికి కృషి జరుగుతుంది.

హైదరాబాద్, మైసూరు ముఖ్యమంత్రులు, మద్రాసు ఆర్థిక మంత్రి ప్రాంతీయాభివృద్ధి సమ విధానంలో ఏర్పాటు కావాలని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్ర మండలాలు ఎలాగూ ఏర్పడుతున్నాయి కాబట్టి ఆయా మండల ప్రాంతాలలో కార్యక్రమాలు సక్రమంగా ఏర్పాటైనాయా లేదా అ మండలాల పరిశీలనకు ఒప్పగించాలని మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం సూచించారట.

ఇటీవల ధరలపెరుగుదల

వస్త్రాల మిల్లుల్లో మరకదుర్లు అధనంగా చేర్చడంలో పరిమితి అనేది విధించినదనుక వల్ల ఒకానొక మూలికి బలాన్యానికి కొందరు లోనైన కారణంగా నూలు వస్త్రాల ధరలు పెరిగాయనీ, ఆహార సామగ్రి ధరలు పెరిగి నందువల్ల కూడా కొంత వస్త్రాలధరలు పెరిగాయనీ శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారట.

రైల్వే రవాణా వృద్ధిలో దక్షిణాదికి అన్యాయం

ఖర్చుల కేటాయింపులో ప్రాంతీయ సమవృద్ధి దృష్టిలో పెట్టకోడం అవసరమని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ కెంగల్ హనుమంతయ్య వాదించారట. మొదటి ప్రణాళికలో దక్షిణాదిలోకంటె ఉత్తరాదిలో ఖర్చు కొక్కువ కేటాయించారని శ్రీ హనుమంతయ్య ఆరోపించారు. ఇదే అన్యాయం రెండో ప్రణాళికలోనూ కొనసాగుతోందన్నారు

రైల్వే రవాణా వృద్ధికి రు 1125 కోట్లరూపాయలు ఖర్చు కేటాయించారన్న మాటే కాని, హైదరాబాద్, మైసూరు, మద్రాసు రాష్ట్రాలలో కొత్త మార్గం ఒక్క మైలు కూడా నిర్మించే ఏర్పాటు లేదని శ్రీ హనుమంతయ్య విమర్శించారు. మద్రాసు రాష్ట్రంలో మార్గం కొంతమేర జంట మార్గం నిర్మిస్తారట. ఉత్తరాదిలో 1600 మైళ్ళ మేర జంటమార్గా లేస్తూ దక్షిణాదిని ఒక్కటోట కూడా కొత్త మార్గమైనా వెయ్యడం లేదన్నారు.

శిస్తుకి ప్రభుత్వపత్రాలపై వడ్డీ!

శ్రీ హనుమంతయ్య చిత్రమయిన సూచన ఒకటి చేసినట్లు తెలుస్తోంది. రైతులు ఇతర పన్ను చెల్లింపుదారులకు ప్రభుత్వం కాండు అమ్మి, వారికి ఎటేటా ఇచ్చే వడ్డీని శిస్తుగా వసూలు చేసుకోవాలని, అంటే రు 12 శిస్తు చెల్లించవలసిన రైతుచేత (కాండ్లు వడ్డీ 4% అనుకుంటే పక్షంలో) రు 800 విలువగల కాండ్స్ కొనిపిస్తే, ఈ కాండ్సుపై వడ్డీతో శిస్తుగా ప్రభుత్వము వసూలు చెయ్యవచ్చు.

శ్రీ నియోగి రు 4800 కోట్లఖర్చులలో మించినదని హెచ్చరిస్తున్నా, ఆ ఖర్చు మొత్తం తగ్గకూడదని హైదరాబాదు ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావు, బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ వాదించారట.

జాతీయాభివృద్ధి మండలి ప్రణాళిక ప్రధాన దృక్పథాన్ని, లక్ష్యాన్ని ఆమోదించిందని సమావేశ అంతరం అధికారప్రకటన వెలువడింది. రైల్వే రవాణా కార్యక్రమాలను ప్రాంతీయ సమవిభాగంకంటె, అభివృద్ధి చెందే పారిశ్రామిక కేంద్రాల ప్రధానంగా పరిగణించిన విషయం మండలి గుర్తించిందని అధికార ప్రకటన వివరించింది. కొందరు ప్రాంతీయ సమవృద్ధి అవసరాన్ని గుర్తుకు తెచ్చారు. అన్నిటికంటె రైల్వేరవాణా శీఘ్రవృద్ధి అవసరాన్ని గుర్తించారు. రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వాల కార్యక్రమాల నిర్వహణలో ఒకరు చేసినపని అవసరంగా మరొకరు కూడా చెయ్యడం సంధివిందకుండా జాగ్రత్తపడాలనీ, పరిస్థితి బట్టి రాష్ట్రప్రభుత్వాలకే నిర్వహణ బాధ్యత అప్పగించాలనీ కొందరు అభిప్రాయపడ్డారు.

రైల్వే రవాణా కార్యక్రమాలను గురించి రైల్వేమంత్రి వివరించారనీ, రెండో ప్రణాళికలో కనీసం 10% వృద్ధిపరచడం లక్ష్యంగా చెప్పారనీ అధికారప్రకటన తెలిపింది.

గూడూరు తాలూకాలో నష్టం

1వ పేజి 7 వ కాలం తరువాయి

యకరాల-కాపు తోటలు పూర్తిగానూ మామిడి, నిమ్మ, జారిజ మున్నగు తోటలు, మిరప, ఉప్పు, పెసర, నువ్వు, వరి మొదలగు పంటలు కొన్ని వేలయకరాలలో జాళమై అనేక లక్షల రూపాయలు నష్టం సంభవించింది. పులికాట్ పరుస్సులోను, బకింగుహామ్ కాలువలోను బర్తీ, కాలీపడటలు కొన్ని మునిగిపోయినాయి.

ఇంతవరకూ స్థానికాధికారులు ఈ ప్రాంతాలను దర్శించలేదు.

ప్రభుత్వము తక్షణమే తగు చర్యలు తీసుకొని, ప్రజలకు ఆహార వస్త్రము, గృహ పరికర పదార్థాలు, అవసర కాలములోనే యిచ్చి గృహ నిర్మాణానికి తగు సహాయం చేయాలని కోరుతున్నాను.

ఉదార స్వభావులను పెద్దలు, ధనికులు వారిసోదర మానవులపట్ల దయజూపుతూ, అన్ని విధములా తగు సహకార సహాయాలు తుఫాను బాధితులకు అందచేయగోరుచున్నాను.

తిరుపతిలో 19 దుకాణాల వర్షం

పట్టణం జలమయం

తిరుపతి, మే 1: ఏప్రిల్ 29 వ తేదీన యిక్కడి 17½ దుకాణాల వర్షం పడినదని అనుకుంటూడుకూడా 1½ దుక్కి వర్షంపడింది. మెరకప్రాంతాలని చెరువుల కట్టలు తెగి, పట్టణాన్ని జలమయం చేశాయి. పల్లపుప్రాంతాలలో, ప్రజలు, కొయ్యలలోతునీళ్లలో ఉండిపోవలసి వచ్చింది. రోడ్డు, రైలు, టెలిగ్రాఫ్, టెలిఫోన్ కార్యాలయాలన్నిటికీ నష్టమైపోయినవి. ఇప్పుడిప్పుడే ఒకదానితర్వాత ఒకటి బాగుచేస్తున్నారు. పట్టణంలో చాలారోడ్డు గండ్లుపడి పాడైపోయినవి. కొండపైకి పోయే రోడ్డుకూడా కొంత కొట్టుకొని పోయింది. తిరుమల కొండపైన 20 దుక్కుల వర్షంపడింది. అలయంలో స్వర్ణద్వారాల వద్ద నీళ్లు ఎగతన్నాయి.

రేణిగుంట విద్యుత్ కేంద్రానికి నష్టం

రేణిగుంట విద్యుచ్ఛక్తి కేంద్రం పైకప్పు గాలికి కొట్టుకొనిపోయింది. విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేసే, రెండు జనరేటర్ల పీళ్లలో తడిసి ముద్దైనాయి. ఈ విద్యుచ్ఛక్తి కేంద్రం యీనుధ్యనే పని ప్రారంభిస్తుంది. పెట్టూరు రిజర్వాయరులో నీటి కొరతవల్ల, చిత్తూరుజిల్లాకు విద్యుచ్ఛక్తి పరఫరాలో, సుమారు 60 శాతంలు మద్రాసు ప్రభుత్వం తగించి వేయడంవల్ల ఆంధ్రప్రభుత్వం రేణిగుంటలో, యీ విద్యుచ్ఛక్తి కేంద్రాన్ని యేర్పాటుచేసి, మూడు జనరేటర్లలో రెండు జనరేటర్లను మాత్రం పెటకొల్పింది. గాలివానవల్ల నష్టపడిన విద్యుత్ కేంద్రం భవనాన్ని, జనరేటర్లను, తిరుగుణం, మరమ్మతుచేయవలసినదిగా రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

అవసరమైతే, విశాఖపట్నంలోనూ, విజయవాడలోనూ, అదనంగాఉన్న విద్యుత్ కేంద్రాలలో పని ప్రారంభింపచేసి చిత్తూరుజిల్లాకు విద్యుచ్ఛక్తి పరఫరాచేయడానికి కూడా ప్రభుత్వం సన్నద్ధంగాఉన్నది.

అమెరికాలో వ్యాపార మాంద్యం?

వ్యవసాయ సామగ్రి, కార్లు తక్కువ ఉత్పత్తి

న్యూయార్కు, మే 1: అమెరికాలో వ్యాపారపరిస్థితి అస్తవ్యస్తమవుతోందనీ, వ్యవసాయ పనిముట్ల అమ్మకం బాగా పడిపోయిందనీ, ఇది మాంద్యానికి "న్యూయార్కు టైమ్సు" పత్రిక అమెరికా ఆర్థికస్థితి అధ్వాన్నమై పోతున్నదనీ, ఉత్పత్తిని తగ్గించడం, కార్మికులను ఉద్యోగాలల్లోంచి తొలగించడం మొదలైన పనులు జరిగి గడ్డలు పరిస్థితి ఏర్పడే చిహ్నాలు కన్పిస్తున్నాయని వ్రాస్తున్నది.

1955లో ఎంతో సౌభాగ్యవంతంగా సాగిపోయిందన్న మంతో మంతో అమెరికన్ రిపబ్లికనులు, ఇప్పుడు అధికారంలో వున్నవారు, సంతోషిస్తూ వచ్చారు. కాని 1956 మధ్యనాటికి వ్యాపారం ఒడుదుడుకుల్లో పడిపోయింది. ఆర్థికవేత్తలు దేశంలో ఆర్థిక మాంద్యం చిహ్నాలకు ఇది ప్రారంభం అని అంటున్నారు. కొందరుమంది 'భయపడేదేమీ లేదు, కొంతకాలం నిలబడవచ్చు' అంటున్నారు.

"న్యూయార్కు టైమ్సు" ఇల్లా వ్రాసింది: "సంప్రదాయ సిద్ధంగా ప్రతి వసంతంలోను వ్యాపారం మమ్మరంగా పుండటం పుండేది. తరవేదు అది లేకపోగా మందం అయిపోయింది. రెండు మూడు సంవత్సరాలుగా ఈ మాంద్యం పొడుచుకుంటూనే వస్తున్నది. కార్ల వ్యాపారంలో చిల్లర వ్యాపారస్థుల వ్యాపారాన్ని పదులుకు పోతున్నారు. ఉత్పత్తిదారుల్లు ఉత్పత్తిని తగ్గించుకుంటున్నారు. అమ్మకాలు తగ్గిపోతుంటే, లాభాలు తగ్గిపోతుంటే తల వొంచుకొని పర్యవసిపోతున్నారు."

అమెరికాలో వ్యాపారం ఎట్లా ఉన్నదో తెలుసుకొనవలసి కార్ల వ్యాపారము వ్యవసాయపు పనిముట్ల వ్యాపారము చూస్తే చాలు. రెండు పరిశ్రమలకు ఎన్నో రకాల పారిశ్రామిక వస్తువులు సామగ్రి అవసరంఅవుతూ వుంటుంది. అందువల్ల ఈ వ్యాపారాలు దెబ్బతింటే, తక్కిన అన్ని వ్యాపారాలు దెబ్బ తింటున్నాయనే అర్థం. నిజానుకొద్దు, వ్యవసాయపు పనిముట్లు ఎక్కువ తయారైనాయి. ఎక్కువగా అమ్ముడు పోయినాయి. ఫలితం బహుర్లన్నీ జాబితోనిండ

నూతన పారిశ్రామిక విధానం

ప్రభుత్వపు జాగ్రత్త: సర్వత్రా సంతృప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 : పార్లమెంటు సభ్యులు, ఇతర అభిజ్ఞవరాలు భారత ప్రభుత్వపు కొత్త పారిశ్రామిక విధానాన్ని మెచ్చుకుంటున్నారు

1948-లో ప్రకటించిన పారిశ్రామిక విధానానికీ, ఈ విధానానికీ కొన్ని తేడాలు వున్నాయి. 1948-లో పరిశ్రమల వర్గీకరణం లేదు. ప్రభుత్వం నడపవలసుకున్న పరిశ్రమలు అప్పుడు అరు మాత్రమే. ఇప్పుడు 17 పరిశ్రమల జాబితా ప్రభుత్వరంగంలో చేర్చారు.

ఈ 8 సంవత్సరాల అనుభవంవల్ల ప్రభుత్వవిధానం ఇట్లా గట్టిపడిందని అభిజ్ఞులంటున్నారు ప్రధానమంత్రి పోలిటిక్స్ రాజ్యస్థాపనలోగలపట్టుదల ఎన్నికల నాటిమంచీ స్పష్టమయిన దూరాన్ని పొందుతూ వచ్చింది. జరిగిన 18 నెలలోను ప్రభుత్వం ఈ దృష్టితో ఎన్నో కార్యాలు, పనులుచేసింది.

ప్రధాన మంత్రికి సోషలిస్టు రాజ్యాన్ని స్థాపించాలని ఉన్నా, నియంతృత్వ రాజ్యమంటే ఇష్టంలేదు. అందువల్ల వ్యక్తిస్వేచ్ఛకీ, ఎంత స్వాతంత్ర్యాన్ని ఇవ్వవచ్చో అంత స్వాతంత్ర్యాన్ని ఇస్తున్నారు. అర్థికరూపమైన అధికారం కొంతమంది చేతులలో కేంద్రీకృతం కాకుండా తన జాగ్రత్తలు వహిస్తున్నారు.

ఈ విధానంలోని ముఖ్యాంశాలపై తెలిసిన పెద్దలు ఇలా చెబుతున్నారు. మొదటి వర్గంలో చేర్చిన పరిశ్రమలలో ప్రస్తుతం వ్యాపారస్థుల రంగంలోవున్నవి. అట్లాగేవుంటాయి. అవి పరిశ్రమనిచేసేటి మేమూనికి పనిచేసినంత కాలంవరకే. అచ్చిన కొనసమ ఏమీ లేదు. రెండో వర్గం పరిశ్రమలలో ప్రభుత్వం ఎక్కువ పాలుపంచుకున్నా, వ్యాపారులను గూడా అవసర సందర్భాలలో కలుపుకుంటుంది. అదేగాక ప్రభుత్వం ఈవర్గం పరిశ్రమలలో అధిపత్య స్థానం వహించేప్పటికి ఎన్నో ప్రణాళికలు అమలు జరగవలసి వుంటుంది. అందువల్ల ఏ ప్రణాళిక కాలంలో ప్రవేశపెట్టబడ్డ పరిశ్రమలు అట్టి, ఆ ప్రణాళిక కాలంలో ఈ పరిశ్రమలపట ప్రభుత్వ వైఖరి నిర్ణయం అవుతూ వుంటుంది. ఈ వర్గాలలోనే చేరి పరిశ్రమలు వ్యాపారస్థుల రంగ పరంగా నడుస్తాయి.

ఈ విధానంలో వున్న అర్థం ఇది. దేశంలో పారిశ్రమలు, కీలకపరిశ్రమలు అన్నీ ప్రభుత్వంచేతుల్లో వుంటాయి. అట్లా కీలకమైన ప్రధాన్యతగూడా ప్రభుత్వం చేతుల్లో వుంటాయి. వీటిలోపల వ్యాపారస్థుల రంగం ప్రభుత్వ రంగం మీద ఆధారపడివుంటాయి. ఇవ్వడు దేశంలో పెరిగిన పురక్కరించుకొని పెద్దమార్పు లేమీ జరక్కపోయినా, ప్రభుత్వం విధానం ఎలాటిదో స్పష్టం అయింది. వ్యాపారస్థుల రంగం సమర్థంగా మైనదిగావుంటే, పని చేస్తుంది.

దేశంలో త్వరితగతిని పరిశ్రమలను నెలకొల్పవలసి వుంది. ఆ కారణంచేతనే ఒకటి, రెండు వర్గాల పరిశ్రమల్లో ప్రభుత్వం బాధ్యతవహించి పనిచేస్తుంది. అంతేగాని వ్యాపారస్థుల రంగంలో అర్థికకూటాలు ఏర్పడేందుకు ఎన్నడు అంగీకరించదు. ఏర్పడనీయదు.

బర్మా భారతీయులకు బ్రిటన్ చేసిన నష్టాలు

పరిహారం ఇచ్చే బాధ్యతకూడా లేదట

న్యూఢిల్లీ, మే 1: యుద్ధకాలంలో బర్మాలో నష్టాలకు గురియైన భారతీయులకు పరిహారం చెల్లించడం విషయమై బర్మాప్రభుత్వం ఎలాటివర్యలు తీసుకున్నదో తెలియదు అని విదేశాంగ మంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదత్ అలీఖాన్ లోక్‌సభకు తెలియజేశారు.

గత యుద్ధంలో బర్మాలో చాలామంది భారతీయులు చాలా నష్టాలకు గురియైనారు. బర్మాలో మొత్తం జరిగిన నష్టం 1050 లక్షల పౌండులు. ఇందులో 780 లక్షల పౌండులకన్నా భారతీయులవి. ఈ అంచనాను 1941 నాటి ధరలనుబట్టి కట్టారు అనిగూడా ఆయన చెప్పారు.

శ్రీ కామత్ : యుద్ధకాలంలో బ్రిటిషువారు అనుసరించిన భూమి దగ్ధ విధానంవల్ల అనంతరం 1945 తిరిగి బ్రిటిషు సేనలే జరిపిన భూకాలబల్లచే కదా ఈ నష్టం కలిగిందే! అందుకు బ్రిటన్ ఏమీ పరిహారాన్ని ఇవ్వవలసి రాలేదనుకుంటున్నారా?

శ్రీ సాదత్ అలీఖాన్: బ్రిటిషు ప్రభుత్వం ఈ విషయంలో న్యాయసూత్రరీత్యా తనకు బాధ్యత లేదంటున్నది. ముఖ్యంగా పరిహారం విషయంలో తనకేమీ సంబంధం లేదంటున్నది. బర్మాప్రభుత్వమే ఈ పరిహారాన్ని చెల్లించాలి.

ఈశాన్య సరిహద్దుల్లో కొత్తప్రాంతాలు

షిల్లాంగ్, మే 1: ఈశాన్య సరిహద్దు ప్రాంత వ్యవస్థకు చెందిన ఒక ఉన్నతాధికారి వివిధ గిరిజన ప్రజలలో పర్యటిస్తున్నారు.

అచింగ్ మారీకి అవలిక్షణుల కల ప్రాంతాలకు ప్రభుత్వపాలన కిందికి తెచ్చే అవకాశాన్ని పరిశీలించటానికి వీరు లాంగందానికి వూనుకున్నారు.

వీరితో కొద్దిమంది గిరిజనులుకూడా ప్రయాణం చేస్తున్నారు.

పరిశ్రమల వర్గీకరణాన్ని గురించిన తొలి అధికార వ్యాఖ్యానం శ్రీ కృష్ణమాచారి నోటినుంచి వెలువడింది, ఈ వర్గీకరణం అతిజాగ్రత్తగా చేశారు. ఇందువల్ల ఈ పరిశ్రమల్లో ఇప్పుడు కాకపోతే రేపు, రేపు కాకపోతే ఎల్లుండి, ప్రభుత్వం గట్టి ఆధిపత్యాన్ని సంపాయించుకునేందుకు వీలుఉంది."

ఈ వర్గీకరణంలో వ్యాపారస్థులరంగానికి అప్పగించిన పరిశ్రమల్లో ప్రభుత్వం ప్రవేశించదని ఎక్కడా లేదు. ఈ విషయాన్నిగూడా శ్రీ కృష్ణమాచారి వివరించేశారు: పరిశ్రమలు ఏమాత్రం భారీఎత్తులో నడిచేవిగావున్నా వాటిని ప్రభుత్వం తన అదుపులో వుంచుతుంది ఇప్పుడు ఈవర్గీకరణంలో మూడో వర్గంలో ఒకపరిశ్రమ పడివున్నదిగనా అని అందులో ప్రభుత్వం ప్రవేశించదానికి ఎక్కడా లేదు. ప్రభుత్వం ప్రవేశించవచ్చు విధిగా ప్రవేశించాలని మాత్రం లేదు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా పార్టీ పోటీ

కార్యవర్గ నిర్ణయం

కాకినాడ, మే 1 : పురపాలక సంఘాల ఎన్నికలలోనూ తదితర స్థానికసంస్థల ఎన్నికలలోనూ, తమపార్టీ తరఫున అభ్యర్థులను నిలబెట్టి పోటీచేయడానికి, ఆంధ్ర ప్రజాపార్టీ కార్యవర్గం నిశ్చయించింది. అభ్యర్థులను నిర్ణయించే అధికారం, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బత్తిన రామకృష్ణారెడ్డికి యిస్తూ మొన్న కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు.

కార్యవర్గ సమావేశం శ్రీ పైడా వెంకటరాయణఅధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు టి. విశ్వనాథం, ఎ. వి. నాగేశ్వరరావు, వి. రామకృష్ణారెడ్డి, వి. గోపాలకృష్ణ, ఎస్. కె. వి. కృష్ణమనోహరం, డి. కొండయ్యశాస్త్రి, శ్రీకాకుళేంద్ర శర్మ పతి, యం. కామేశ్వరరావు, వి. పి. మల్లికార్జునరావు, నీలం రాఘవరావు, యం. రాజేశ్వరరావు, కె. వెంకటరంగం, వి. ఎ. సుబ్రహ్మణ్యం, కె. వి. సాంబశివరావు, యస్. సుబ్బారావు, టి. ఎ. యస్. శర్మ పతి రావు, టి. ఆర్. శర్మ, కె. వి. కృష్ణరావు, వి. రామచంద్రరావు ప్రభృతులు హాజరైనారు.

కంచెపేల సభలో సంఘానికి అధ్యక్షులుగా నియమితులు కావడం చేత శ్రీ తెన్నేటి విశ్వనాథం పార్టీ అధ్యక్షుడ పదవికి యిచ్చిన రాజీనామాను ఆంగీకరించారు.

ఇన్నాళ్ళు ప్రజాపార్టీ, ఆంధ్ర జేనానికి శ్రీ విశ్వనాథం చేసిన సేవను కొనియాడుతూ సూరిన పదవిని స్వీకరించినందులకు అభినందించుతూ తీర్మానించారు. ఎన్నికలకు శ్రీ విశ్వనాథం సహాయ సహకారములు పార్టీకి లభించగలవని, కార్యవర్గం, ఈ తీర్మానంలో ఆశాభావం వెల్లడించింది.

కాకినాడ సభలకు, స్థానిక సంస్థలకు, ఎన్నికలలో, పార్టీతరఫున అభ్యర్థులను పోటీ పెట్టటకు నిశ్చయించుతూ, అభ్యర్థుల నిర్ణయమును, ఎన్నికలకు సంబంధించిన తదితర చర్యలను తీసుకొనుటకు, పార్టీచిహ్నాలను కేటాయించుటకు ప్రధానకార్యదర్శి శ్రీ బత్తిన రామకృష్ణారావుకు అధికారమిచ్చారు.

ఏప్రాంతంలోనైనా, ఆ ప్రాంతపు ప్రజాపార్టీ కార్యవర్గం, పురపాలక సంఘ ఎన్నికలలోనూ, స్థానిక సంస్థల ఎన్నికలలోనూ, పోటీ చేయదలచినట్లయితే, ఆ కార్యవర్గం తుండుగా రాష్ట్రపార్టీ కార్యవర్గం అనుమతి పొందాలి.

ఈ ఎన్నికల సందర్భంలో, ఆయా ప్రాంతాలలోని ప్రజాపార్టీ కార్యవర్గములు ప్రజాక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వాంఛనీయమనుకొన్నచోట ఎన్నికలలోనూ, ఎన్నికల అనంతరము, ఇతర రాజకీయ పార్టీలతో పొత్తు కలవాలి.

ఈ పై విషయాలలో, పార్టీపార్టీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్రపార్టీ కార్యవర్గ బాధ్యతలను పెరపెర్చుటకు అయనకు అధికారమివ్వడమైనది.

కంభంలో హిందీ విద్యానికేతన్

కంభం, మే 1: ఇక్కడ కాళోజీ హిందీ విద్యానికేతన్‌కు, ఏప్రిల్ 27వ తేదీన జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు శ్రీ బుట్టా వెంకట సుబ్బయ్యగుప్త ప్రారంభోత్సవం చేశారు. పాలకవర్గం, శ్రీ గుప్తకు వ్యాగత పత్రం సమర్పించారు.

పాలకవర్గ అధ్యక్షులు శ్రీ పేర్ల వస్తగిరి పాహెజ్ స్వాగతం చెబుతూ, ప్రస్తుతం వేసవి శెలవులలో, విద్యార్థులకు ఉచితంగా హిందీ నేర్పుటకు, దీనిని ప్రారంభించామని, పెద్దల సాయం భూతి సహాయం ఉంటే, తరువాతకూడా, దీనిని ఉచిత హిందీ విద్యాలయంగా నడుపగలమని ఆశిస్తున్నామని చెప్పారు.

శ్రీ గుప్త, అందరూ, హిందీ నేర్చుకొంటూ, విద్యాలయాన్ని అభివృద్ధిలోకి తేవాలని, విద్యార్థులు క్రమశిక్షణలో, విద్యాలయ గౌరవ ప్రతిష్ఠలు పెంపొందించితే, పెద్దల సహాయంలో యీ విద్యాలయానికి భవనం కూడా యేర్పాటు చేసుకోవచ్చునని సలహాయిచ్చారు.

సంఘ కార్యదర్శి శ్రీ జి. వెన్నారావు, ప్రస్తుతం యీ విద్యాలయంలో 80 మంది ఉన్నారని, యింకా ఎక్కువమంది చేరాలని విజ్ఞప్తిచేశారు.

సవరణ

విజయవాడలో జరిగిన ఆంధ్రరాష్ట్ర హరిజన, క్రైస్తవ మహాసభలో ఇన్సిట్యూట్ పరీక్షకట్టుకు పాలుపరి రాబడి రు 800నుంచి రు. 200 కుమార్తమనిగారి నట్లు మార్చి 29 పత్రికలో పడింది పాలు రాబడి రు 800 కాగా, వెలకు రు200 లోపు రాబడివారికి ఇన్సిట్యూట్ పర్టిఫికెట్లు యివ్వాలని ప్రభుత్వాన్ని కోరినట్లు సంఘ అధ్యక్షులు శ్రీ ఎ. జోసెఫ్ తెలుపుతున్నారు.

అర్ధవీడు హైస్కూలు

ఏప్రిల్ 29 ఆంధ్ర పత్రికలో కి పుటలో 8వ శ్రేణిలో "వార్తాధారాలు సెరవేర్చినా తీసివేస్తామన్నారు" అనే వార్తలో కంభం హైస్కూలు అవకాశానికి బదులుగా అర్ధవీడు హైస్కూలు అని చదువుకోవలెను.

శ్రీ యద్దనపూడి రామబ్రహ్మం స్టాళ్ళలోనూ జరుగనున్న అంతర్జాతీయ రబ్బరు పోటీలకు భారత ప్రతినిధులుగా వీరూ, శ్రీ కె. వెంకటకృష్ణయ్య గారు యూరోపు దేశ ప్రయాణమై వెళ్ళుతున్నారు.

పుష్కరంలో బియ్యం కొరత వుండదు

రాజమండ్రి, ఏప్రిల్ 30: గోదావరి పుష్కర కాలంలో రామచంద్రపురం తాలూకా - రాజమండ్రి పట్టణ బియ్యపు సరఫరాలంతా కలసి 15000 బస్తాల బియ్యం రాజమండ్రిలో నిలవ ఉంచుతామని, 166 బస్తాల బస్తా (18 పంచాలు) రు 84/ చొప్పున విక్రయిస్తామని, రాజమండ్రి సబ్‌కలెక్టరు వద్ద వప్పుకున్నట్లు తెలుస్తున్నది. అందుచేత పుష్కర కాలంలో రాజమండ్రిలో బియ్యం లోటు ఉండదని భావిస్తున్నారు.

ఉచిత భోజన సదుపాయాలు

రామచంద్రపురం తాలూకాలోని బియ్యం మిల్లుల యజమానులు సంఘం పుష్కరాలకు 10 రోజులపాటు రోజుకు 500 మంది యాత్రికులకు ఉచిత భోజన సదుపాయాల ఏర్పాటు చేయాలని శ్రీ ఏలేటి జానకయ్యగారి అధ్యక్షులుగా యిందుకొక సంఘాన్ని యేర్పాటు చేసుకున్నారు.

పెద్ద సారాబట్టి స్వాధీనం

ఈనెల 28న రంపచోడవరం తాలూకా 'బియ్యంపట్టి' గ్రామంలోని కొండల ప్రాంతాన్ని సర్కిల్ యిన్స్పెక్టరు శ్రీ పాలమణి, సబ్ యిన్స్పెక్టరు శ్రీ ఎ. రామగోపాల్ పిబ్బందితో ముట్టడించి—4 పూరా బట్టీలను కాగుతూ ఉన్న 44 గాలన్ల పెడిపూరా 1700 గాలన్ల పులిసినతుట్ట, పూరా తయారుకాలా వ్యాధీన పర్చుకుని, 8 మందిని అరెస్టు చేసి రాజమండ్రి తీసుకు వచ్చారు.

స్వర్గీయ డాక్టర్ దిగవల్లి సుబ్బారావు

ఆంధ్ర ప్రజారోగ్య శాఖ డైరెక్టరు డాక్టర్ దిగవల్లి సుబ్బారావుగారి ఆకస్మిక మరణం పట్ల తమ సంతాపమును తెల్పుతూ-రానున్న గోదావరి పుష్కర సందర్భంలో వారు చాల శ్రమ తీసుకొని ఆరోగ్య భద్రతకు తగు ఏర్పాట్లు చేసినందుకు వారి ప్రజాసేవా నిరతిని ప్రశంసిస్తూ జిల్లాకలెక్టరు శ్రీ ఎ. కృష్ణస్వామి అధ్యక్షతన జరిగిన గోదావరి పుష్కర సంఘ సమావేశంలో తీర్మానించారు. (స్వ. వి.)

వైద్య కళాశాల వారి సంతాపం

విశాఖపట్నం, మే 2: ఆంధ్రా మెడికల్ కాలేజి అధ్యాపకులూ విద్యార్థులూ నిన్న ప్రిన్సిపాల్ డాక్టరు వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశమై డా॥ దిగవల్లి సుబ్బారావు అకాల మృతికి సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానం చేశారు.

శ్రీ సుబ్బారావు కొంతకాలము ఇక్కడ హైజీన్ అధ్యాపకులుగా పని చేశారు. (స్వ. వి.)

ఆంధ్రరాష్ట్ర ఫల ప్రదర్శనం

విశాఖపట్టణము, ఏప్రిల్ 29: ఆంధ్రరాష్ట్ర తృతీయ ఫలప్రదర్శనం భారతి, ఆహారశాఖ మంత్రి శ్రీ ఎ. పి. జెయిన్ అధ్యక్షతన మే 27, 28 తేదీలలో విశాఖపట్టణంలో జరుగుతుంది. గవర్నరు శ్రీ పి. యం. త్రివేదీ ప్రారంభోత్సవం చేస్తారు. ముఖ్యమంత్రి శ్రీ బి. గోపాల రెడ్డి బహుమతులు పంచిపెడతారు.

(స్వ. వి.)

రాయబరం

రాయబరం, ఏప్రిల్ 29: శ్రీ రామయ్య ఉన్నత పాఠశాల వార్షికోత్సవం ఆంధ్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన జరిగింది. పథికులకు శ్రీయుతులు దేవులపల్లి పద్మనాభశాస్త్రి, ఉండవల్లి సత్యనారాయణమూర్తి గారలు వ్యాగతం చెప్పారు. పూరస్వత సంఘ వార్షిక నివేదికను శ్రీ దువ్వూరి లక్ష్మీ భాస్కర రెడ్డి చదివారు. అనంతరం పాటిశ్రీరాములు తైలవర్ణ చిత్రాన్ని శ్రీ ఎస్. వి. పి. పట్టాభి రామారావు ఆవిష్కరించారు. బోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ఉపముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి పంచిపెట్టారు. శ్రీ పందూరి సుబ్బారావు వందన సమర్పణ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు నిర్మించుకున్న బహిరంగ కళా మందిరాన్ని శ్రీ సంజీవరెడ్డి ప్రారంభించారు.

ప్రపంచమంతటా మేదినోత్సవం

కమ్యూనిస్టుల బలప్రదర్శనతో శాంతివాంఛ ప్రకటనలు

లండన్, మే 1: మే దినోత్సవాల సందర్భంలో కమ్యూనిస్టుదేశాలు తమ బలాన్ని ప్రదర్శిస్తూ, తమ శాంతి లక్ష్యాన్ని దేశసంరక్షణలో జాగరూకత తమ వ్యక్తీకరించాయి. చాలాదేశాల రాజధానులలో సైనికవిద్యార్థులు, ఊరేగింపులు, ప్రదర్శనలు జరిగాయి.

మాస్కోలో రక్షణమంత్రి మార్షల్ జార్జి జుకోవ్ సైనికవందనాన్ని స్వీకరిస్తూ, "రష్యా శాంతిని ఆకాంక్షిస్తున్నది. కాని ఎవరన్నా మనకు అపకారం తలపెట్టదలచుకుంటే అర్థాన్ని చెప్పడానికి సైన్యాన్నిగూడా సర్వసన్నద్ధంగా వుంచుతున్నాడి" అన్నారు.

మాస్కో ప్రదర్శనలలో, ఉపన్యాసాలలో పోలిష్ సంఘటనాన్ని ప్రస్తావించకపోలేదు; విస్పష్టంగా లేదు. రష్యాలో అన్ని రాష్ట్రాలలోను ఈ ఉత్సవాలు జరిగాయి.

పెకింగులో మావో త్సే తుంగ్ మొదట్న సైనికులతోపాటు పోలిష్ సంఘాన్ని గూడా ప్రదర్శించారు.

పెకింగులో సైనిక అధ్యక్షుడు మార్షల్ పీటుంగ్, సైనికాధివందనం స్వీకరించారు. 10 లక్షలమంది ప్రజలు ఈ ఉత్సవాలను చూడడానికి పెకింగుకు వచ్చారు. 5 లక్షలమంది ఊరేగింపుల్లో పాల్గొన్నారు.

ఉత్తర వియత్నాంలో గూడా సైనికులాలాగా పోలిష్ సంఘాలు ప్రదర్శితమైనాయి. లక్షమందికిపైగా ప్రజలు మాస్కోలోలాగా ప్రధానమంత్రి ఫామ్ వాన్‌డాంగ్ ఇండోచైనా విషయమై ఇంతో కొనసాగవలసి జరగాలని కోరారు. ఆ దేశాధ్యక్షుడు చాలాసేపటి మీద సైనికాధివందనాన్ని స్వీకరించారు.

ప్రాగ్‌లో వేలకొలది ప్రదర్శనలు దేశాలలోను గూడా కొత్త పేరు పంచా వచ్చి ఎలా ప్రదర్శనల్లో పాల్గొన్నారు. ఇక్కడ మార్షల్ ఎంజిల్స్, కొనిక్ వంటి గొప్ప పోలిష్ పటం కన్పించలేదు.

బార్సా బెర్లిన్‌లో 2500 మంది జర్మన్ డెమోక్రాటిక్ రిపబ్లిక్ సైనికుల ప్రదర్శనలుచేశారు. పాయంధళగటాలు, మోటారు సైనికదళాలు గూడా ఇందులో పాల్గొన్నారు. ఇలాటి సైనికుల ప్రదర్శనం జరగడం ఇక్కడ ఇదే మొదలు.

బార్సాలో పోలిష్ కార్మికుల ప్రదర్శనలు చేశారు. ఇక్కడ గూడా పోలిష్ ప్రస్తావ లేదు. ఈ ప్రదర్శనలు టెలివిజన్‌లో ప్రజలు చూశారు.

యుగోస్లావియాలో తోరుక వర్గంలో సైనిక విద్యాసాలు జరిగాయి. మార్షల్ టిటో సైనికాధివందనం స్వీకరించారు.

ఇటలీలో కార్మికసంఘాలు జరిపిన మే దినోత్సవాలలో కార్మికులు అసంఖ్యాకంగా పాల్గొన్నారు. అఖరికి యీ సంవత్సరం కేథలిక్ క్రైస్తవ మతాధిపతి పోపు గూడా మే దినోత్సవాన్ని పాటించాడు. అందువల్ల స్పెయిన్‌లో గూడా ఉత్సవాలు జరిగాయి. కార్మికులకు సెలవు ఇచ్చారు.

పారిస్‌లో అధికారులు ప్రదర్శనలను నిషేధించారు.

జపానులో 10 లక్షల మందికి పైగా కార్మికులు ఉత్సవాన్ని జరుపుకున్నారు. 1952 లో లాగా తగాదాలు జరక్కుండా ప్రభుత్వం నుంచి బందోబస్తు చేసింది.

సింగపూరులో కొన్ని దుకాణాలు మాత్రం తమ పనివారికి సెలవుఇచ్చారు. మిగతా దుకాణాలన్నీ తెరిచే వున్నాయి. కమ్యూనిస్టు అల్లర్లు జరక్కుండా ప్రభుత్వం గట్టి బోలీసు బందోబస్తు చేసింది.

శ్రీలంకలో మే దినం సెలవు దినంగా ప్రకటించారు ప్రధాని మంత్రి భండారు, ఇతర పక్షాలతో కలిసి, పెద్ద ఊరేగింపుకు నేతృత్వం వహించారు. పాయంధళగటాలు, జరిగిన సభలో ప్రధాన మంత్రి శ్రీ భండారు నాయకే మాట్లాడారు.

మాస్కోలో ఈ సంవత్సరం కొత్త రకం విమానాలను అట్టే ప్రదర్శనంలో పెట్టలేదు. కాని కొంతకాలం క్రితం ప్రయాణం చేసేటట్టి విమానాలుకూడా ఈ సందర్భంలో జరిగిన విన్యాసాలలో పాల్గొన్నాయి. మిగ్ 17 రకం జెట్ విమానాలన్నా ప్రత్యేకమైన ఇంటి విమానాలు 50 కూడా ఈ ప్రదర్శనలలో పాల్గొన్నట్లు మాస్కో రేడియో ప్రకటించింది. రష్యా కమ్యూనిస్టు పార్టీ కాయకులు, ప్రభుత్వకాయకులు ఈ ఉత్సవాన్ని తిలకించారు. మార్షల్ జుకోవ్ మేదినోత్సవాన్ని వీక్షించారు.

ఈ ఉత్సవాన్నంలో ఆయన తేలాలాడాడు! క్రితపు సామ్రాజ్యవాదిత్వపు అరుపులు ఇంకా తగ్గలేదు. అందువల్ల పోలియట్ ప్రజలు అప్రమత్తులై వుండాలి. ఈ సామ్రాజ్యవాదులు ప్రత్యక్షయుద్ధాన్ని, పూనించాలని, అంతర్జాతీయమైన ఉద్రేకాలను పెంచాలని, అంతర్జాతీయ సమస్యలు పరిష్కారం కాకుండా అడ్డుపుల్లలు వేయాలని చూస్తున్నారు. కాని పోలియట్ యూనియన్ మాత్రం అకాంక్షిస్తున్నది. సమాజవాద విధానాన్ని అనుసరిస్తున్నది. అంతర్జాతీయమైన ఉద్రేకాలను ఉపశమింపచేయడానికి ప్రయత్నాలు చేస్తూనేవుంది. అన్ని దేశాలలో అర్థికసహకారం పెరగాలని గూడా ప్రయత్నిస్తున్నది.

మార్షల్ జుకోవ్ తమ ప్రసంగంలో సమిష్టి నాయకత్వం వైశిష్ట్యాన్ని ఉగ్రడించారు. రష్యా ప్రతిపాదించిన నిరాయుధీకరణ ప్రతిపాదన మూలంగాను, సైనిక వ్యయాన్ని తగ్గించుకోవడం మూలంగాను, సైన్యాలను తగ్గించడం వల్లను పోలియట్ కాంతికాంక్ష నిజం అవుతున్నదన్నారు. "యుద్ధభయం వున్నా, రష్యా శాంతికోసం కృషి చేస్తూనేవుంటుంది. రష్యా ప్రజలు శాంతివిరోధుల మాటలను జాగ్రత్తగా పరిశీలిస్తూనే వున్నారు. ఈ మాటలు తమ ఎల్లలదాకా ఎక్కకుండా చూడడానికి తగిన చర్యలను అవలంబిస్తూనే వున్నారు. అది అధునాతనమైన ఆయుధాలను ధరించి రష్యాసైన్యం ప్రజలను కాపాడడానికి సర్వథా సిద్ధంగావుంది. తమ మాతృదేశ సంరక్షణార్థం ఈ సైన్యాలు సర్వథా సన్నద్ధం అయి వున్నాయి"

ఢిల్లీలో మే దినోత్సవాలు

న్యూఢిల్లీ, మే 1 : అనేక వేల మంది కార్మికులు మే దినోత్సవాలలో పాల్గొన్నారు.

ఢిల్లీ ట్రేడ్ యూనియన్ సంఘం ఆధ్వర్యంలో రామలీలా మైదానం వద్ద ఒకసభ జరిగింది. ఇందులో నగరంలోని దాదాపు 70 కార్మికసంఘాలు పాల్గొన్నాయి. ఢిల్లీ ట్రేడ్ యూనియన్ కాయకులు శ్రీ వి. డి. జోషీ ఊరేగింపు వేళానికి అధ్యక్షత వహించారు.

సంయుక్తమే దినోత్సవ సంఘం మరొక సమావేశాన్ని ఏర్పాటుచేసింది. శ్రీయుతులు పి. భీమసేనం, ఎస్. పి. కాకయ్య, అమృతరావు గోవిందరావు, వి. సుబ్బారాయుడు, జి. సత్య నారాయణ, అడుసుమల్లి శ్రీనివాస రావు, పాలిశెట్టి వేంకటరావు, తోటమూడి జయరామదాస్, కోదూరి సత్యనారాయణ, గొల్లపూడి కృష్ణారావు గారలు,

చెడుగా లేవు-హీనంగా ఉన్నాయి

ఆయుధ విసర్జన సమాలోచనలు

లండన్, మే 1: లండన్‌లో పూర్తవుతున్న ఆయుధాల తగ్గింపు సమాలోచనలపై బ్రిటిష్ ప్రధాని శ్రీ ఆంథోనీ ఈడెన్ ఒక రకమైన అభిప్రాయాన్ని, అమెరికా ప్రతినిధి శ్రీ హెరాల్డ్ స్టాసన్, ఇంకో రకమైన అభిప్రాయాన్ని వెల్లడించారు.

శ్రీ స్టాసన్ ఈ సమాలోచనలు విఫలం కాకోతున్నాయని అంటూ ఇందుకు రష్యా కారణమని శ్రీ జుల్స్ మోక్ శ్రీ కృష్ణమేనన్ అన్నమాటలు కొంత కారణం అని చెప్పాడు.

రష్యా కాయకులు బ్రిటన్‌లో పర్యటిస్తూ విలేఖరుల గోష్ఠిలో ఈ ఆయుధ విసర్జన సమాలోచనలో బాగా పొగడం లేదని, సమాలోచనలు పూర్తిగా నష్టపడుతున్నాయని ఆయుధవిసర్జన సంఘం అనడంకంటే ఆయుధ విసర్జన (కాకరికం) సంఘం అనడం మంచిదని అన్నారు.

వీరి మాటలవల్ల ఈ సంఘం సమాలోచనలు అశాస్త్రమైనవని శ్రీ స్టాసన్ ఆరోపిస్తున్నాడు.

శ్రీ ఈడెన్ ఈ వ్యవహారం రష్యా కాయకులు అంటున్నంత హీనంగా లేకపోయినా మెరుగుదిగా హీనంగానే వున్నట్లు నేడు కామన్సులో చెప్పారు.

రష్యా ఇప్పుడు మామూలు ఆయుధాలకే గాక, అణువు ఆయుధాలను గూడా తగ్గించుకోవాలని, ఆ తగ్గింపుల విషయంగూడా, చర్చించడానికి అనుమతించింది. అయినా పశ్చిమ రాజ్యాలకు సంతృప్తి కల్గడంలేదు. పశ్చిమరాజ్యాల విమానాలద్వారా తనిఖీలు జరగాలంటున్నారు రష్యా గూడా ఒక తనిఖీపద్ధతిని ప్రతిపాదించగానే అది పశ్చిమరాజ్యాలకు నచించడం లేదు. వీరి సమస్యంతా ఈ విమానాలద్వారా తనిఖీలమీదవుంది.

ఆంధ్ర విశ్వకళాపరిషత్తు సంగీత పరీక్షలు

వాల్తేరు, మే 1: మార్చి 1956 లో జరిగిన సంగీతం డిప్లొమా పరీక్షలలో ఉత్తీర్ణులయినవారు:

1 3 5 6 10 12 13 16 18 19 21 22 23 24 25 26 27 28 29 30 31 33 34 35 36 38.

వేటపాలెం

వేటపాలెం సంఘాన్నకళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఎన్నికలలో అధ్యక్షులు-శ్రీ బండ్ల వెంకటేశ్వర రావు, ఉపాధ్యక్షులు - కాకర్ల పి. ఎస్. కాదరి, ప్రధాన కార్యదర్శి-కాకర్ల టి. శేషాచార్యులు, కోశాధికారి—శ్రీ ఎస్. వి. సుబ్బారావు, సభ్యులు—శ్రీయుతులు పి. భీమలింగం, ఎస్. పి. కాకయ్య, అమృతుని గోవిందరావు, వి. సుబ్బారాయుడు, జి. సత్య నారాయణ, అడుసుమల్లి శ్రీనివాస రావు, పాలిశెట్టి వేంకటరావు, తోటమూడి జయరామదాస్, కోదూరి సత్యనారాయణ, గొల్లపూడి కృష్ణారావు గారలు.

నిషేధపు సరకుల రవాణా

(Excepted Articles)

రైల్వేల బాధ్యతలు

భారత రైల్వేల చట్టములోని 75వ సెక్షన్ క్రింది 2వ షెడ్యూలులో "నిషేధపు సరకులు" గా వివరింపబడిన సరుకుల వ్యాపారాలు విలువ రూ 800/- లకు మించినప్పుడు, సదరు వ్యాపారులలోని సరకుల వివరములున్నూ, సరకు విలువయన్నూ స్పష్టపరుచబడి, సదరు సరకుల రవాణాకుగాను (అధిక జబాబు వారి వసూలుకుటకై) చెల్లించవలసిన నిర్ణీతపు రుసుమును రైల్వేవారు రవాణాకు అంగీకరించుటకు మాత్రంగా చెల్లించిన దేగాని, అట్టి సరకుల వ్యాపారాలు తిరుగుదల, విలువ తగ్గుదల, నష్టము వగైరా బాధ్యతలు రైల్వేవారు వహించరు.

పైన తెలిపినట్టి యేపార్శిల్ లేక వ్యాపారాలు విలువ రు 800/- లకు మించినప్పుడు సదరు సరకు సంపువారుగాని లేక సంపువారి అధికారపూర్వకపు యేజెంటు గాని, సరకు రవాణా (ఫార్వార్డింగు) నోటునందు నిర్ణీతపు రవాణా చార్జీలు చెల్లించుటకు అంగీకరించువిధియు లేనిదియు తెలుపవలెను. చెల్లించుటకు సంసిద్ధముగా లేనిపక్షములో సరకు రవాణాకు అంగీకరింపబడునను గాని, సదరు సరకుమీద అదనంగా చెల్లించవలసిన రుసుము చెల్లించవలసిన, ఆ సరకు తిగ్గుదల, తరుగుదల, నష్టము వగైరాలకు సంబంధించిన బాధ్యతలకు రైల్వేవారు పూచీ పడరు. సరకు విలువమీద చెల్లించవలసిన అదనపు సర్చార్జీ ప్రతిసరకు మీద మందుగానే చెల్లించవలెను.

కడియారములు, చేతివి, గోడవి, యింకా యితర రకములు, మ్యూజులు పరికి, పుట్టిపాత్రము, గాజుసామానులు, పైన పుట్టిపాత్రలు, పాలరాయి సామానులు, శిలాక్షలు, కాల్వలు, చేసు, ఉన్ని, రేడియో (వైర్‌లెస్) పరికరములు ఫోటో చిత్ర పరికరములు, స్టాడ్యుయిరీ, సంగీతద్రవ్యములు వీని తాలూకు అన్నిరకములైనవి "నిషేధపు సరకులు" లో కొన్ని రకములకు ఉదాహరణములు.

"నిషేధింపబడిన సరక

గంటల పంచాంగం

శ్రీ దుర్ముఖ సం॥ చైత్ర బ॥ అష్టమి 1956- సం॥ మే 3 గురువారం
సౌ॥ అష్టమి 21-36 వ్రత 16-15
వర్జ్యం 20-39 ల 22-24 వ.
బు॥ నవమి మే 4 శుక్రవారం
సౌ॥ నవమి 26.2 వ॥ 18-38
వర్జ్యం లా 2-16 ల.8-59 వ.

ఆంధ్రపత్రిక

ఒక కేంద్రమే మొదటిది
సకల శుభ్రతయిన దేశ మంతటా కలిగి ఆ కొనుటకు వలసినదానికి
కలాంతరము వలసినదానికి
(మహాభారతము)

శ్రీ దుర్ముఖ సం॥ చైత్ర బ॥ అష్టమి
గురువారం

ప్రభుత్వకార్యక్రమాల అమలు పద్ధతి

గ్రామీణ నీటివసతి, పారిశుధ్యం అభివృద్ధిచేయడానికి మంజూరు అయిన సలహాలతుల రూపాయిలేగాక పైన మరొక లక్షరూపాయిలు ఖర్చు అయినా గ్రామాలకు నీటివసతి ఏర్పడ్డం గాని, పారిశుధ్యం అభివృద్ధి కావడంగాని జరుగలేదని రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి ఆందోళన పొందుతున్నారు. ఈ కార్యక్రమం అమలునుగురించి పూర్తి వివరాలను అందజేయవలసిందిగా పారిశుధ్య ఇంజనీరింగు శాఖవారు మొత్తంమీద కేంద్రప్రభుత్వం మంజూరుచేసిన మొత్తంకంటే ఎక్కువ మొత్తాన్ని ఖర్చు చేశారు!

నీటివసతులను ఏర్పరచక, నీరు పల్లయికి పరికరాలను సమీకరించకుండ అంత మొత్తాన్ని ఖర్చుచేస్తే కేంద్రప్రభుత్వం ఖర్చుకు ఆమోదిస్తుందా? కాలుగు శాలాశాలకు నీరు పల్లయి చేయడానికి, గ్రామాల్లో పారిశుధ్యాన్ని వృద్ధిచేయడానికి వినియోగం కావలసిన సలహాల రూపాయిలు ఖర్చు అయినా ఒక్క గ్రామానికైనా నీటివసతి ఏర్పడనప్పుడు కేంద్ర ప్రభుత్వం తిరిగి మరొక సలహాల రూపాయిలను మంజూరు చేసే అవకాశం వున్నదా?

మొదటి నిర్ణయం ప్రకారం, మామూలు ఆకాశం ప్రకారం ఈ కార్యక్రమాన్ని ప్రజారోగ్యశాఖవారు నిర్వహించవలసి వుంటుంది. కాని గ్రామాల నీటి వసతిని, పారిశుధ్యాన్ని ప్రజారోగ్య శాఖ బాగు చేయలేదని నిర్ణయించి క్రిందటి సంవత్సరమే ఈ బాధ్యతను "శానిటరీ" (పారిశుధ్యం) ఇంజనీరింగ్ శాఖకు అప్పగించినట్లు కన్పిస్తుంది. ఈ బాధ్యతా నిర్వహణకు ఈ ఇంజనీరింగ్ శాఖ క్రిందటి జూన్‌లో పూనుకున్నది. అప్పట్నుంచీ పని జరుగుతూ వున్నట్లే లెక్క. సంవత్సరాంతానికి జరిగిన పని ఏమిటని విచారిస్తే లారీలు, జీపులు, గొట్టాలు కన్పించినవి! ఈ పరిస్థితికి బాధ్యులు ఎవరు? కార్యక్రమం నిర్ణయ ప్రకారం జరక్కపోవడానికి కారణం ఏమిటి? ప్రభుత్వం ఈ విషయాలను విచారిస్తుంది. లోపాలను సర్దుబాటు చేయడానికి కూడా ప్రయత్నిస్తుంది. ఇందువల్ల ఆశించే ప్రయోజనం వుండదు. ఇకముందు ఇలాంటివి జరుగవని కూడా ఎవ్వరూ హామీ ఇవ్వలేరు.

'శానిటరీ' ఇంజనీరింగ్ శాఖ ఈ కార్యక్రమాన్ని మొదట నిర్ణయమైన ప్రకారం సాగింపలేక పోవడానికి కారణం తగినంత సిబ్బంది లేకపోవడమేనని తెలుస్తున్నది. ఈ కార్యక్రమాన్ని అమలు చేసేందుకు అవసరమైన సిబ్బందిని మంజూరు చేయవలసిందని ఇంజనీరు ప్రభుత్వాన్ని అభ్యర్థించినట్లు, ప్రభుత్వం ఈ అభ్యర్థనపై ఏమీ చర్య తీసుకోనట్లుకూడా అప్పుడు వెల్లడి అయింది. ఒక కార్యక్రమాన్ని రూపొందించడంలో గాని, ఆ కార్యక్రమం అమలుకు ఉత్తరువులు ఇవ్వడంలో గాని ప్రభుత్వం అన్ని వ్యవహారాలనూ విచారించి చేయాలి. ఇలాంటి పరిస్థితులు ఏర్పడవు. నాలుగు వందల గ్రామాలకు మంచినీరు సప్లయి చేసి, ఆ గ్రామాల పారిశుధ్యాన్ని వృద్ధిచేయడానికి తయారుఅయిన ఈ పథకం చాలా చిన్నదే కావచ్చును. సలహాల ఒక్క లక్ష రూపాయలతో కొన్నటువంటి పరికరాలు ముమ్మందు సద్వినియోగం కావచ్చును కూడా. కాని చిన్న విషయాల్లోనూ, పెద్ద విషయాల్లోనూ ప్రభుత్వ కార్యవిధానాలు ఒకేవిధంగా వుంటున్నవి. ఇందువల్ల ఏ కార్యక్రమమూ నిర్ణయానుసారం అమలుకాకపోవడము, ఖర్చులు అంచనాలను మించిపోవడమూ జరుగుచున్నది. ఈ ఖర్చులపై సమగ్రమైన విచారణ లేకపోవడంవల్ల పరిస్థితులు కొనసాగుచే అవకాశం లేకుండా వున్నది. ఈ సంఘటనను పురస్కరించుకొని అయినా ప్రభుత్వం వ్యయపద్ధతులపై సమగ్రమైన విచారణ జరిపించడానికి ఒక సంఘాన్ని నియమించాలి. ప్రభుత్వ కార్యక్రమాలు ఉత్సాహ జనకంగా ఆశావంతంగావున్నా ఫలితాలు అశాభంగకరంగా వుండడానికి కారణాలు అన్వేషించి, వాటిని తొలగించడానికి ప్రభుత్వం ముమ్మందు అయినా తగిన చర్యలు తీసుకో వలసివుంటుంది.

హైద్రాబాద్‌లో

హైద్రాబాద్, మే 1: ఈ ఉదయం ముగ్గురు సంఘం, అఖిల హైద్రాబాద్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సంఘాలు మే దినోత్సవ సందర్భంలో తమ కోరికలను సమర్పించాలని ఊరేగింపు, పారిశ్రామిక సంస్థలను యూనిటుగా మారి ప్రదర్శనలు జరిపాయి. పారిశ్రామిక సంస్థలను యూనిటుగా మారి ప్రదర్శనలు జరిపాయి. ఆ ఊరేగింపులో సమావేశాలు జరిపాయి. పారిశ్రామిక సంస్థలను యూనిటుగా మారి ప్రదర్శనలు జరిపాయి. ఆ ఊరేగింపులో సమావేశాలు జరిపాయి.

ఖండాంతరాలకు వ్యాపించిన

భారతీయ సంస్కృతి

శ్రీ రేవా కోటేశ్వరరావు

ప్రాచీన భారతీయ సంస్కృతి అపూర్వమయినది. ఆసియా ఖండాన్నంతా పవిత్రకావ్యంగా ఒకర్పడానికి భారతదేశం చేసిన కృషి మహత్వపూర్ణమయినది. యూరోపును జాగరిత ఖండంగా చేయడానికి గ్రీసు, రోమ దేశాలు చేసిన కృషితో ఇతిహాసంలోని పుటలన్నీ నిండిపోయినయ్. కాని ఆసియా ఖండంలోని యావత్తు భూభాగాన్ని పవిత్రకావ్యంగా చేయడానికి భారతదేశం చేసినకృషి అసమానమైంది. కాని ఇందులో ఆశ్చర్య మేమంటే ఈ విషయంలో ఇతిహాసం మౌనంగా వుంది.

హిమాలయాలుగాని, హిందూ మహాసాగరంలాంటి గంభీరమయిన విశాల సముద్రంగాని భారతీయుల మార్గాన్ని అవరోధించలేకపోయినయ్. భారతదేశం తన పరిధిలో వుండలేదని దుఃఖపడింది. పరుగాది నిష్ణుయయిన భారతదేశం ప్రపంచంలో ఎట్టి సంబంధం లేకుండా వుండలేదని క్రీస్తు ఆవిర్భవించిన వెంటనే తెలిసింది. అతి ప్రాచీన కాలంలో స్థల, జలమార్గాలద్వారా భారతీయ వాణిజ్యపరులు ప్రపంచపు మలుదిక్కుల బయిల్దేరారు. బాబిలోనియా, అసీరియా, మధ్యధరా సముద్ర తీరపు ప్రాచీన రాజ్యాలతో వాణిజ్య విషయంలో భారతదేశం అతి సన్నిహిత సంబంధం నుంచుకున్నది. ఇది అసత్యమయినది కాదు. ఈ విషయం చారిత్రికులవల్ల, ప్రాచీన శాసనాలవల్ల రుజువయింది. ఆ విషయాన్ని ఇప్పుడిందరూ యావత్ ప్రపంచానికి ఇదివరకే తెలిసినదే. భారతదేశపు విశిష్ట భాగాల్లో రోమన్ పాలనపు స్వర్ణయుగపు నాటి శిల్పం ఎక్కువగా దొరికినయ్. భారతదేశంలోని విలువైనవస్తువుల కొరకు రోమదేశం ప్రతి ఏడాది అనేక కోట్ల "సెస్టర్లు" ఇచ్చేదట. దానివల్లనే వారి నాణాలు యిక్కడ ఎక్కువ సంఖ్యలో వుండగల్గినయ్.

సుకరాతుని హయాం

ఈ విధంగా పశ్చిమ రాజ్యాలతో సంబంధ మేర్పడిన తరువాత భారతీయ సంస్కృతి, ఈ దేశాల్లో విరాటంగా వ్యాపించింది. సుకరాతుని సమయంలో భారతీయ కార్యనిపుణులు, తత్వవేత్తలు గ్రీకు దేశంలో ప్రచారం చేస్తూండేవారు. విశ్వబల్ల పై విషయం చక్కగా రుజువవుతుంది. ఇది గాక "పైథాగోరస్" తత్వజ్ఞానం, భారతీయ దార్శనిక తత్వంతో ప్రభావం చేసింది. ఇదేగాక ప్రారంభిక క్రైస్తవులు, మైథిలియన్‌లు, దీని వల్లనే ప్రభావితం చెందారు. ధర్మప్రచారం కొరకు ఆశోకుడు పంపిన మాతలు యవనరాజు, అర్థిక్రా మరచాలా వచ్చారు. ఆ సమయంలో అలెగ్జాండ్రియా భారతీయ పద్ధతి, సంస్కృతి ప్రచార నిలయంగా వుండి. ఫాతిలేం బుద్ధగిరజాల్లో ఒక పెయింటింగ్ గానూ, ఖుషిగానూ భావిస్తూండేవారు. క్రిస్తు మతానికి చెందిన అనేక సిద్ధాంతాలు, విధులు, సంప్రదాయాలు కిరణాలీ పీఠాల వ్యవస్థలలో ఏర్పాటులో ప్రణాళికలో ఫాదరీలు కొన్నిటిని అమలుపరిచారు.

హిందూమత వ్యాప్తి

క్రీస్తుకు పూర్వపు రోమన్ చక్రవర్తి దేశాలకి వెళ్లేవారు. దానికి తోడు హిందూ ధర్మం మహా క్రైస్తవుల మధ్యనుండిన సంబంధాలకి పూర్వమే అర్థమానియాలో వ్యాపించింది. రెండు వారికి సమీపంలోనే కృష్ణుడులను ఒకటుంది. ఆ అయిదులో కృష్ణుని మంగళ స్వరూపమయిన దివ్యసుందర విగ్రహాలు కొనుక్కొని విరాటపుల్లుతుంటుంది. ఈ మందిరాన్ని పడగొట్టి వేలమట్టం చేయడానికాను ఫాదరీలు వచ్చారు. కాని అయిదు రకపరైన హిందువులు హైర్యతతో సమంతకపైన హైర్యతైర్యాన్ని చూడి పోవాడి రక్షించారు. నిజం చెప్పాలంటే మొంగలుల వచ్చే వరకూ పశ్చిమ ఆసియా హిందూధర్మ రక్షణకు దీక్షా ధారణ చేసింది. ఈ భూభాగమంతటా మనకు మిత్రులు భగవద్గీతలు ఎక్కడకూ తమ ఛాయలో ప్రజల్ని దీక్షా కలకాన్ని చేస్తుండేది. త్యాగానికి, దేవుడు, భాషలకు ప్రతీకం భగవద్గీతం.

పాశ్చాత్య దేశాల్లో అన్యదృష్టులతో చూచిన భారతీయ ప్రభావం ఎక్కువగానే కనిపిస్తుంది. కళ, విజ్ఞాన శాస్త్రాలు భారతదేశం చేసిన దేన మకుతీరలుయినది. గణితంలో "దశమాంశం" ప్రణాళికలకూడా ప్రచారంచింది భారతదేశమే. ఇది శాస్త్ర విజ్ఞానానికి కొత్త విధానం. ఇది చదివితే గణితం అభివృద్ధికావడానికి దారాపు మార్గాలు కూడా మే అయేది. పాశ్చాత్య ప్రపంచం యూక్లిడ్ గణిత శాస్త్ర విషయంలో ఋణపడివుంది భారతదేశానికి. ఓషధి విజ్ఞానంలో, చికిత్సాశాస్త్రవిషయంలోను యూరప్ భారతదానికి ఎంతో ఋణపడివుంది. శిల్పం విషయంలో విజ్ఞాన విషయంలో పెద్ద అడుగు పాశ్చాత్య చిత్రకళ యూరప్

అగ్నిప్రమాదంలో ఆరుగురిమరణం

బేతాపల్లిలో -- 3 గొడ్లు, 50 ఇళ్లు కూడా దగ్ధం

గుంతకల్లు, మే 1: గుత్తితాలూకా బేతాపల్లి గ్రామంలో, ఏప్రిలు 26 ఉదయం 11 గంటలకు ఘోరమైన అగ్నిప్రమాదం సంభవించి ముగ్గురు స్త్రీలు, ఒక పురుషుడు, ఒక బాలుడు, ఒకబాలిక, మొత్తం 6 గురు చనిపోయారు. మూడు పశువులుకూడా అగ్నికి ఆహుతి అయినాయి.

ఇవిగాక 30 పూరిగుడిసెలు, 20 మట్టిమిద్దెలు దగ్ధమైనవి. ఆ నష్టం 50 వేలు ఉంటుందని అంచనా.

ఈ యేడు వేసవికాలం ప్రారంభమైనదాదిగా, యింతటి ఘోరప్రమాదం ఆంధ్రలో యింకెక్కడా జరగలేదు.

సంర్రపల్లెలో 80 ఇళ్లు దగ్ధం

జిల్లాకలెక్టరుచే తాత్కాలిక సహాయం

సంర్రపల్లె, ఏప్రిల్ 30. ఏప్రిల్ 24 సాయంత్రం ఐదారు ఇళ్లు తప్ప మిగతా 80 ఇళ్లు కాలిపోయినవి. కట్టు వస్త్రాలు తప్ప అన్ని వస్తువులు, నిత్యం పనుపు, బట్టెపనుపు వస్తువులమేత, సజ్జకంపలు మొదలైనవి కాలిపోయినవి. జిల్లాకలెక్టరు శాశ్వతిక సహాయం చేస్తామన్నారు. పరిసర ప్రాంతంలోని ప్రజలు, ప్రభుత్వం త్వరగా సహాయం చేయాలని జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ వాగిరెడ్డి సుబ్బారెడ్డి విజ్ఞప్తిచేస్తున్నారు.

ఇళ్లు కూలి 5 గురికి గాయాలు

పెద్దదోర్నాలవద్ద

మార్కాపురం, మే 1: శ్రీశైలం రోడ్డు పనులకోసం పెద్ద దోర్నాల గ్రామంలో సిమెంటు నిల్వచేయడానికోసం కట్టిన ఒక సిమెంటు భూతకట్టడం నిన్న ఉదయం ఆకస్మికంగా మూలి విరుగుపడి గాయపడ్డారు. గాయపడినవారిలో ఒక మూపర్వైజరుకు మణికట్టు విరిగింది. ఒక అసిస్టెంటు యింజనీరుపై కప్పు పడుపుపడి బలమైన దెబ్బ తగిలినదని తెలియవచ్చింది.

తిరుపతిలో చలవపందిళ్లు

తిరుపతి, ఏప్రిల్ 30: ఈ పురపాలకసంఘం, యిటీవల శ్రీ సి. ఎస్. రామయ్య అధ్యక్షతన సమావేశమై, బజారువీధుల ప్రజల విజ్ఞప్తిప్రకారం, కారుల్లోడ్లకు, సిమెంటుకాని బాటలకు కష్టంలేకుండా, వేసవికాలంలో పందిళ్లుతయారుచేయడానికి అనుమతి యివ్వాలని తీర్మానించారు. జూలై ఆఖరువరకు, యీ పందిళ్లు ఉండుటకు వచ్చు.

కొన్ని చోట్ల తుపరలు

మద్రాసు, మే 3: కోస్తాలోకొన్ని ప్రాంతాలలో జల్లులు పడినాయి. అన్నిచోట్లా తెరికి ఇచ్చింది. కంటలింతిలలో రెండు దుక్కులు వర్షించింది. 6వ తేదీ శనాయంత్రంలోగా ఆంధ్ర కోస్తాలో తుపరలు పడవచ్చును.

పరుల దౌర్బల్యం మనబలం కాదు

కాంగ్రెస్ అధ్యక్షులకు శ్రీ నెహ్రూ బోధ

న్యూఢిల్లీ, మే 3: ఇతర పక్షాల దౌర్బల్యం కాంగ్రెసుకు బలం అనుకోరాదని ప్రధాని శ్రీ నెహ్రూ ఇక్కడి రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు, కార్యదర్శుల సమావేశం ప్రారంభిస్తూ అన్నారు.

కాంగ్రెసులో స్వచ్ఛంద క్రమశిక్షణ, అంతరంగిక బలాలను వృద్ధిపరచి, శత్రువులను మరి ముఖాశత్రువులను నిరాకరించవలసిన అగత్యాన్ని శ్రీ నెహ్రూ వివరించారు.

పూర్వాశ్రమ ఆర్థిక పునర్నిర్మాణం వంటి బృహత్కార్యం వహించడానికి కాంగ్రెసు సంస్థ అంతరంగిక దౌర్బల్యాలను తొలగించుకోవాలన్నారు.

రాష్ట్ర పునర్నిర్మాణ సమస్యలూలంగా ఇటీవల కాంగ్రెస్ సంస్థ అతికష్టమైన సమస్యల్ని విమర్శనిస్థితుల్ని ఎదుర్కొందని అధ్యక్షులు శ్రీ ఢేబర్ అన్నారు. ద్వితీయ ప్రణాళిక నిర్వహణలో సంస్థ కాంగ్రెస్ పిడ్డపడాలన్నారు.

ఉదయం రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు కార్యదర్శులు కొందరు తమతమ అభిప్రాయాలను తెలిపారు.

తిరుపతికి 5 వ తేదీన ఆచార్యభావే రాక

వరంగల్, ఏప్రిల్ 30: చిత్తూరు జిల్లాలో పాదయాత్రచేస్తూ యీ నెల 5వ తేదీన ఆచార్యభావే తిరుపతికి వస్తున్నారు. శ్రీవేంకటేశ్వరవిద్యాలయంలో జరిగే కార్యకర్తల (భూదానం సంపత్తిదానం ఇచ్చినవారు) సమావేశంలో విశేషాలు ఉపన్యసిస్తారు. కార్యకర్తలందరు ఆ సమావేశంలో తప్పక పాల్గొనవలసిందిగా చిత్తూరుజిల్లా భూదాన సంచాలక్ శ్రీ ఎస్. రాధాకృష్ణయ్య విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇంజనీర్లు

న్యూఢిల్లీ, మే 1: ద్వితీయ ప్రణాళికలో మొదటిదేడు (1956-57) నాటికి లోయ ప్రాజెక్టులకు ఈ క్రింది ఉద్యోగులు అవసరమని శ్రీ సుభేలాల్ పార్లమెంటులో చెప్పారు పట్టా పొందిన ఇంజనీర్లు 5, 278 ఓవర్సీస్ మొదలైనవారు 16, 291 ఇతరులు 12,584.

ప్రణాళిక అమలుచేయడానికి (1960-61 లో పట్టాపొందిన ఇంజనీర్లు 5881 మంది ఓవర్సీర్లు మొదలైనవారు 18, 156 మంది ఇతరులు 15069 మంది అవసరమౌతారు.

నేపాలు రాజు పట్టాభిషేకం

భారతనదీనదాల జలంతో అభిషేకం

ఖట్మాండు మే 2: నేపాలురాజు మహేంద్ర వీరవిక్రమషా దేవ పట్టాభిషేకం, 10-38కు జరిగింది. అతి పురాతనమైన హైందవ సాంప్రదాయాన్ని అనుసరించి, వేదోక్తంగా ఈ ఉత్సవం కొనసాగింది. పెద్దలు నిర్ణయించిన శుభలగ్నంలో పాలోహితులు రత్నఖచితమైన కిరీటాన్ని ఆయన తలమీద వుంచారు.

అంతకు ముందు మూర్ధాభిషేకం జరిగింది. భారతి దేశంలోని పర్వతనదీ నదాలలో జలాలతోను, పంచామృతాలను ఈ అభిషేకం కొనసాగింది. బ్రాహ్మణుడు తూర్పు నుంచి నీటితోను, క్షత్రియుడు దక్షిణం నుంచి పాలతోను, వైశ్యుడు పశ్చిమం నుంచి పెరుగుతోను, శూద్రుడు ఉత్తరం నుంచి తేనెతోను అభిషేకించారు. రాజ పాలోహితులు సర్వనదీనద జలాలతోను అభిషేకించారు.

తిర్వాతి రాజు సింహాసనం అధిష్ఠించాడు. ఈఅభిషేకం ఫలితంగా అగ్నితేజస్సును, సూర్యుని విభూతిని, ఇంద్రునికి క్షేమ రాజ్యగడియంలో గలుగుతాడని విశ్వాసం. రాజు సింహాసనం ఎక్కుతుంటే శంఖాలు పూరించారు. వేదగానంచేశారు. బాయిద్యాలన్నీ మ్రోగాయి. ఆ సింహాసనం ఎద్దు, పిల్లి, చిరుతపులి, పెద్దపులి చర్మాలు సంయోగంతో అలంకరించారు. ఆ సింహాసనం పై అమర్చారు రాజ పాలోహితులు రత్నాలు, ప్రవాళాలు, ముత్యాలు కలిగి దగదగాయమానంగా వెలుగుతున్న కిరీటాన్ని రాజు తలమీదవుంచారు.

రెండుగంటలు ఉత్సవతతిరంగం జరిగిన అనంతరం మహారాజు ధర్మాన్ని పాలిస్తానని ప్రతిజ్ఞచేశారు. "ధర్మము, నీతి నిస్సంశయంగా పాలిస్తాను ఎప్పుడూ నిరంకుశత్వాన్ని చూపను." అని సంస్కృతంలో ఆయన కఠోర పారంపర్యంగా వస్తున్న ప్రతిజ్ఞను పఠించారు.

అప్పుడు రాజ పురోహితుడు ఇలా ప్రకటించారు: "ఇదుగో — ఈయన మా రాజు. ఈయన సోముడు. బ్రాహ్మణరాజు" అన్నారు. రాజమందిరపు బయటద్వారంద్వారా ప్రజలు జయ జయ ధ్వానాలు చేశారు. అప్పుడు జాతీయ గీతం వాయిద్యాలమీద మ్రోగింది. తిరిగ్నులు మ్రోగాయి.

ఈ ఉత్సవం "హనుమాన్ ధోకా" భవనంలో జరిగింది. దీన్ని నిర్మించి 400 సంవత్సరాలైనవి అవుతుంది. మహారాజు తిన వగరుఅయిన "వాగ్గాయణ్ హిందిభవనం" నుంచి సర్వాలంకరణ భూషితమైన ఏనుగును ఎక్కివచ్చారు. రాణి రత్నాదేవిగూడా ఆయన పరివారమువుంది. మంత్రులు, ఇతర పరివారము వెనక నడిచారు. ప్రజలు బారులు తీరి బాటకు ఇటూ అటూ నిలబడి జయజయధ్వానాలు చేశారు. రాజధానినగరం నుంచి హనుమాన్ ధోకా భవనానికి ఒక మైలు దూరంవుంది; బారులుతీరి జనం క్రిక్కిరిసి వున్నారు.

హనుమాన్ ధోకా భవనాన్ని చేరుకోగానే రాజు, రాణి ఇద్దరు భూమిమీద ఆసీనులై విధిగ మంత్రుని ఆరాధించారు. బ్రాహ్మణులు వేదగానం చేశారు. రాజదంపతులు భారతి నదీనద పవిత్రజలాలతో మంగళ స్నానాలు చేశారు. అనంతరం మూర్ధాభిషేక, పట్టాభిషేక మహోత్సవాలు జరిగాయి.

ఈ ఉత్సవాలకు అనేక దేశాల నుండి రాయబారులు వచ్చారు. భారతదేశం, చైనా, అమెరికా, బ్రిటన్, బర్మా, స్విట్జర్లాండు, జపాను, లావోస్, కంబోడియా, ఇండోనీషియా, సింహళం, తాయ్‌లాండు, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ సిక్కిం, భూటాన్ దేశాల నుండి రాయబారులు వచ్చారు.

ఉత్సవం అయిన తర్వాత సర్వప్రజా రక్షకుడైన మహారాజు ప్రజల కానుకలను అందుకున్నారు. మంత్రులు, సామంతులు, ఉద్యోగులు, పర్వతపుత్రులు, అంతా మహారాజుకు కానుకలు సమర్పించారు.

రాజు ఆ మహోత్సవంలో రెండు గంటలు విశ్రాంతి తీసుకొని తర్వాత ఏనుగును ఎక్కి 'గుండికేశ్' కు వెళ్లారు. అక్కడ ఈ రాజు దర్బారుతీరి ప్రజలకు తన పరిపాలనను గూర్చిన ప్రకటనను వినిపించారు.

ఈ శుభసందర్భంలో భారతి రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ ఒక సందేశాన్ని పంపించారు. ఈ పండుగలో ఆయన ఈ ఉత్సవంపట పంతోషాన్ని వెల్లడించి నేపాల్ భారతి దేశాల సంబంధాలు ఇకముందు మరింత సన్నిహితం కాగలవని ఆశిస్తున్నామన్నారు.

2½ లక్షల మంది హరిజనులకు బౌద్ధదీక్ష

పూణా, మే 2 బుద్ధజయంతి ఉత్సవాలలో రెండున్నర లక్షలమంది పెద్దయెత్తు కులాలవారు బౌద్ధ 'దీక్ష' గ్రహిస్తారు. వీరికి శ్రీ అంబేద్కర్ వాయనులు. ఈ దీక్ష యివ్వటానికి, బర్మా, శ్రీలంక, చైనా, తదితర దేశాలనుంచి చాలామంది బౌద్ధభిక్షువులను ఆహ్వానిస్తారని తెలుస్తున్నది.

లండన్, మే 2: జాలుగు పాకిస్తాన్ విధ్వంసక నౌకలను (డిస్ట్రాయర్) నవీన పద్ధతులలో పునర్నిర్మించటానికి అమెరికా సహాయం చేస్తుంది

పాకిస్తాన్ నేటికి బ్రిటన్ నుంచి యిదేవలసి కొన్నది.

స్త్రీలవారసత్వంలో భూములు ఉండరాదు

లోక్‌సభ చర్చల్లో సూచనలు

న్యూఢిల్లీ, మే 1: హిందూ ఆస్తి వారసత్వం బిల్లుపై చర్చ ఇవాళ లోక్‌సభలో కొనసాగినప్పుడు, ఈ బిల్లును అమలుజరిపితే కాంగ్రెసు సంస్థ విచ్ఛిన్నమై పోతుందని శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ (కాంగ్రెసు) హెచ్చరించారు. ఢిల్లీ కానాట్ ప్లేస్‌లో నీతాకోకచిలుకల్లా తిరిగే స్త్రీల సలహాలకి బదులు ప్రభుత్వం హిందూ గృహాల్లోని వృద్ధ వనితల అభిప్రాయం తెలుసుకోడం మంచిదన్నారు. తండ్రి ఆస్తిలో కొడుకుతోపాటు కూతురికి సమానవాటా ఇస్తే గృహజీవనం భగ్నమై కోర్టుదావాలు కొల్లలుగా పెరిగిపోతాయన్నారు.

బెంగాల్ బీహార్ లీనం కాకపోతే

పూర్వ నిర్ణయానుసారం ఎన్నికలు

న్యూఢిల్లీ, మే 2: బొంబాయి నగరాన్నుంచి లోకసభకు ఎన్నికైనవారని శ్రీ టాండన్ విమర్శించారు. స్త్రీలకు సమాన హక్కులివ్వవలసిందేకాని తండ్రి ఆస్తిలో వాటాకిబగులు, భర్త ఆస్తిలో వాటా ఇవ్వాలని శ్రీ టాండన్, వారి అనుయాయులు సూచించారు.

కన్నాట్ ప్లేస్ నీతాకోకచిలుకలని స్వయంగా పాట్టు పోషించుకుంటున్న విద్యావంతులైన స్త్రీలను శ్రీ టాండన్ హేళన చేసినందుకు శ్రీ యస్. యస్. మోరే ఆక్షేపణ తెలిపారు. ఈ బిల్లుకు విరుద్ధంగా ప్రసంగిస్తున్న కాంగ్రెస్ సభ్యులు ఎన్నికల వాగ్దానాలను భంగపరుస్తున్నారన్నారు.

స్త్రీలకుఆస్తివాటావిషయంలోలోక్ సభస్త్రీసభ్యులు భిన్నాభిప్రాయాలు ప్రకటించారు. ఈ వారసత్వ శాసనం భూమి ఆస్తులకు వర్తింప చెయ్యకూడదని శ్రీమతి ఉమా నెహ్రూ వాదించారు. లేకపోతే భూమిఆస్తులు చెక్కముక్కలైపోయి కోర్టుదావాలు పెరిగిపోతాయని శ్రీమతి నెహ్రూ అన్నారు.

రాజమాత కమలేందుమతిమా ఈబిల్లు పల్లె గృహంలో శాంతి నశిస్తుందని హెచ్చరించారు. గ్రామ పంచాయతీల తీరుగవు పరిష్కారాలవల్ల కోర్టు దావాలు పెరగకుండా చూడవచ్చునని, కనీస కమతాలు నిర్ణయించి భూమి చెక్కముక్కలు కాకుండా చూడవచ్చునని ఒక కాంగ్రెస్ సభ్యురాలు వాదానికి జవాబిచ్చారు. మలబారులో స్త్రీలకు సమానహక్కు లున్నందువల్ల గృహజీవనం భిద్రమైపోలేదని శ్రీమతి అమ్ము స్వామినాథన్ చెప్పారు.

(ప్రదేశ్‌ని బీహార్‌ని రెండేసి రాష్ట్రాలుగానూ విడగొట్టి, హైదరాబాదులోని మరాఠ్వాడాని ప్రత్యేక రాష్ట్రంగా నిర్మించాలని డా॥ అంబేద్కర్ సూచించారు.

శ్రీమతి లీలావతిమున్షీ మహారాష్ట్రుల ఒత్తిడికి లొంగి బొంబాయి నిర్ణయం మార్చుకోకూడదని భారతప్రభుత్వాన్ని హెచ్చరించారు. శ్రీ బి. సి. ఘోష్ (ప్రజాసోషలిస్టు) బొంబాయిని మహారాష్ట్రంలో చేర్చాలని వాదించారు.

భర్తఆస్తిలో వాటా

కానుకారులు పాత్రత్యుల కాపు ప్రభావానికి లోనైనవారని శ్రీ టాండన్ విమర్శించారు. స్త్రీలకు సమాన హక్కులివ్వవలసిందేకాని తండ్రి ఆస్తిలో వాటాకిబగులు, భర్త ఆస్తిలో వాటా ఇవ్వాలని శ్రీ టాండన్, వారి అనుయాయులు సూచించారు.

కన్నాట్ ప్లేస్ నీతాకోకచిలుకలని స్వయంగా పాట్టు పోషించుకుంటున్న విద్యావంతులైన స్త్రీలను శ్రీ టాండన్ హేళన చేసినందుకు శ్రీ యస్. యస్. మోరే ఆక్షేపణ తెలిపారు. ఈ బిల్లుకు విరుద్ధంగా ప్రసంగిస్తున్న కాంగ్రెస్ సభ్యులు ఎన్నికల వాగ్దానాలను భంగపరుస్తున్నారన్నారు.

స్త్రీలకుఆస్తివాటావిషయంలోలోక్ సభస్త్రీసభ్యులు భిన్నాభిప్రాయాలు ప్రకటించారు. ఈ వారసత్వ శాసనం భూమి ఆస్తులకు వర్తింప చెయ్యకూడదని శ్రీమతి ఉమా నెహ్రూ వాదించారు. లేకపోతే భూమిఆస్తులు చెక్కముక్కలైపోయి కోర్టుదావాలు పెరిగిపోతాయని శ్రీమతి నెహ్రూ అన్నారు.

రాజమాత కమలేందుమతిమా ఈబిల్లు పల్లె గృహంలో శాంతి నశిస్తుందని హెచ్చరించారు. గ్రామ పంచాయతీల తీరుగవు పరిష్కారాలవల్ల కోర్టు దావాలు పెరగకుండా చూడవచ్చునని, కనీస కమతాలు నిర్ణయించి భూమి చెక్కముక్కలు కాకుండా చూడవచ్చునని ఒక కాంగ్రెస్ సభ్యురాలు వాదానికి జవాబిచ్చారు. మలబారులో స్త్రీలకు సమానహక్కు లున్నందువల్ల గృహజీవనం భిద్రమైపోలేదని శ్రీమతి అమ్ము స్వామినాథన్ చెప్పారు.

కాశ్మీరుసుంచి 5 లక్షల ముస్లింల పరారీ!

పాక్ ప్రధానిఆరోపణ

ఢాకా, మే 1: భారత దేశంలో చేరిన కాశ్మీరు ప్రాంతంలో కల్లోలం చెలరేగుతున్నట్లు తమకు సమాచారం చేరిందనీ ఇక్కడ అత్యధిక సంఖ్యాకులైన సమస్యుడీయుల్ని అల్ప సంఖ్యాక వర్గంగా మార్చివ్యాజానికి పుట్ట జరుగుతోందనీ, దీనివల్ల ఇప్పటికప్పుడే రిలక్షలమంది మహమ్మదీయులు కాశ్మీరునించి పాకిస్తాన్ పరారైనారని పాకిస్తాన్ ప్రధాని శ్రీ చౌదరి మహమ్మదాలీ పత్రికా సమావేశంలో ప్రకటించారు.

పాకిస్తాన్ పత్రికా విలేఖరికి మరో సమాచారం తెలిసింది. కాశ్మీర్ ని హిమాచల్ ప్రదేశ్ లో లీనం చెయ్యాలని భారత ప్రభుత్వం ప్రయత్నిస్తోందట. ఈ సమాచారం అడగానికి, ఇలా లీనం చెయ్యడం సరికాదు గానే కాదు. న్యాయ శాసనరీత్యా, రాజ్యాంగరీత్యా దోషం అని ప్రధాని జవాబిచ్చారు. కాశ్మీరు వ్యవస్థాపక సమితి ఆధ్వర్యంలో జనవాక్య సేకరణ ద్వారా గానే తప్ప మరో విధంగా న్యాయంగా ప్రజాభిమతం తెలుసుకోవానికి వీల్లేదన్నారు.

అస్సాం ఎల్లల్లో భారత సేనలు

పరోక్షపక్షాలకు జవాబిస్తూ, తూర్పు పాకిస్తాన్ - అస్సాం సరిహద్దుల్లో భారత సైన్యం కొంత కేంద్రీకరించిన మాట నిజమే అని శ్రీ మహమ్మదాలీ చెప్పారు.

రాజ్యసభకు పని కల్పించాలి

సభ్యుల ఘోష

న్యూఢిల్లీ, మే 3: రాజ్యసభకు సంబంధించిన బిల్లులపై సూచనలు చేసే అధికారం కలిగించేందుకు, అలాటి బిల్లులను సమిష్టి పరిశీలన సంఘాలకు పంపించవలసిందిగా తాను లోక్ సభ సభ్యులతో మాట్లాడి ఒప్పిస్తానని పార్లియాంగ మంత్రి పండిత్ పంత్ నేడు రాజ్యసభలో హామీ ఇచ్చారు.

ఢిల్లీ పత్రికలలో రాజ్యసభకు పని యేమీ లేదు గనుక బాయిదా పడుతుందన్న వార్తలను మార్చి ప్రజాసోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ ఘోష్ ఈ ప్రశ్నను లేవనెత్తారు. ఈ వార్త నిజమా అబద్ధమా చెప్పవలసిందని కోరారు. మీ రాజ్యసభకు ఏమీపని ఎందుకులేదు? పార్లమెంటు, పరిశీలనచేయవలసిన కానవాలు ఎన్నో వున్నాయే! అటువంటప్పుడు ఈ సభకు పని లేకపోవడం అంటూ ఎట్లా ఏర్పడుతోంది? ఇదంతా చూస్తుంటే ముఖ్యమైన పనిలేనందుకు దిగువసభలో ప్రాంరంభించాల్సిన పనికి మాలిన సంప్రదాయం ఒకటి ఏర్పాటైనట్లు కన్పిస్తున్నది. రాజ్యాంగంలో భవం బిల్లులని, కాని బిల్లులని మాత్రమే లేదా కల్పించారు. అంతేగాని ముఖ్యము, ముఖ్యముకానిది అన్న లేదాను ఈ సభల విషయంలో పేర్కొనలేదు. దిగువ సభఅయిన లోక్ సభ రాజ్యాంగంలోలేని మహోదాసు అనుభవిద్దామనిచూస్తే దానికి మా అభిక్షేపణ తెప్పక తప్పదు" అన్నారు.

రాజ్యసభకు పండిత్ పంత్ బాయసులు. ఆయన అంటే తమకు కోపంగా వున్నదని శ్రీ ఘోష్ అన్నారు. "పండిత్ పంత్‌కు ఎప్పుడూ పని వుంటూనే వుంటుంది. ఆయనకు ఈ సభపై దృష్టి వున్నట్లు కన్పించదు. ఆయన ఇక్కడకు రారు. మాట్లాడరు. ఈసభ హక్కులు ఏమాత్రమున్నా దిగూడా ఆయన చూడరు. అందుచేత కోపంగా వున్నది" అన్నారు.

ఇంతలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ్ సిన్హా సభను కొద్దికాలం వాయిదా వేయవలసి వచ్చేట్లుగా వున్నదన్నారు.

శ్రీ ఘోష్: అయితే అసంగతి ముందుగా సభకు తెలియాలా లేదా?

పండిత్ పంత్: సభ్యులకు అసౌకర్యం కల్గించినందుకు విచారిస్తున్నాను. దీనిని పెద్దలసభగా అంతాభావించారు. అలాటివారితో పని చెమ్మదిగా సాగుతుంది. కాని ఇప్పుడు సభలో యువకులు చాలామంది వున్నారు. వారికి ఏదో తెగాదా కావాలి. సభ కూర్చున్నదికాబట్టి అంతా అయ్యేదాకా వేచి వుండాలంటే కష్టం. పరిస్థితులనుగూడా గ్రహించాలి. ఇతర దేశాలలో ఎగువసభల విషయంగూడా ఇట్లాగే వుంటుంది. ఈ సభలోగూడా ముఖ్యమైన బిల్లులు ప్రతిపాదించడానికి ప్రయత్నాలు జరక్కపోలేదు. అయితా తు బాయిదా తీర్మానయిన జేమీ కొదనుపుంటాను.

శ్రీ ఘోష్: సభాజాతుపని వైఖరి సభకు అవమానం కల్గించేదిగా వుంది. రాజ్య సభకు ఇతర దేశాల ఎగువసభలకు పోలిక లేదు. బ్రిటిషువారి ప్రభువుల సభగూడా దీనికంటె, తక్కువపని ఇంతకి సభాబాయకుని భావంలో ఈ సభ అంతిఅల్పమయిన దయితే, ఈ సభే అనవసరం. రద్దుచేయడం మంచిది.

తిరుపతి ఉన్నత పాఠశాల విద్యార్థులు—ఆటల పోటీలలో విజేతలు.

తెలంగాణాలో ఆయుర్వేద వైద్యం

వరంగల్లువైద్యప్రముఖుని విజ్ఞప్తి

ఆయుర్వేద విశారద శ్రీ టి. వై. వరసింహాచారిగారు వరంగల్లునుంచి ఈ విధంగా వ్రాస్తున్నారు:

సమగ్రంగా ఇతర ప్రాంతాలకంటే తెలంగాణములో చాలామంది ఆయుర్వేద వైద్యులు అనుభవంకంగా వస్తున్నవారే. వీరిలో నిరక్షరాస్యుల సంఖ్య హెచ్చు. అంతేకాకుండా, ఈ వైద్యం ఇక్కడ విరివిగా పద్మశాలీల చేతుల్లోకి పెరిగి పెద్దదయింది.

ఆయుర్వేదాన్నిగూర్చి పనుగ్రంగా చర్చించాలంటే ఏ కొద్దిమందో మాత్రమే తెలంగాణాలో కన్పిస్తారు అయినా వీరికి దాన్నిగూర్చి చెయవలసిన ప్రచారాలతో అట్టే సంబంధాలున్నట్లు కన్పించదు. రాజకీయంగా, జైళ్లానికంగా వెనుకబడివున్న ఈ వైద్యులను ఉద్ధరించటానికి, ఆయుర్వేద వైద్యులందరూ సంఘటితపడాలి. ఇందుకుగాను వారి వారి ప్రాంతాలను పదులలోని ఆయుర్వేద వైద్యాభివృద్ధికి పాటుపడాలి.

హైదరాబాద్ ప్రభుత్వం దాదాపు 15 సంవత్సరాలక్రితం ఆయుర్వేద కళాశాలనుఒకదానినిప్రారంభించింది! కాని అందులో హిందీ బోధనాభాషగా వున్నందున అది ఆంధ్ర తెలంగాణాలోని వైద్య విద్యార్థులవలనను ఆకర్షించలేకపోయింది. ఇంతేకాకుండా ప్రభుత్వపక్షాన ఏ ఒక్క ఆయుర్వేద పాఠశాలనూ తెలంగాణా వారికొరకు స్థాపించలేదు. ఈ లాంటి స్థితిలో ఆయుర్వేద వైద్యరంగంలో నిరక్షరాస్యతకంటే ఇంకేమంటుంది? అయినా ఈ వైద్యం తెలంగాణా మొత్తంలో విరివిగా ప్రజా బాహుళ్యానికి అందుబాటులో వుండి ప్రజలకు సేవచేస్తూన్నది. ఈ కాదు ఈ వైద్యమే లేకుంటే ప్రభుత్వము, విద్యేతులు ఎంత డబ్బును సంభావనల్లాగా అర్పించి ఎన్ని వైద్యశాలలను స్థాపించవలసి వచ్చేదో చెప్పలేము. కాని ఈ పద్ధతిని ప్రభుత్వం గ్రహించినకూడా, ఆయుర్వేద వైద్యరంగంలో గల నిరక్షరాస్యతను రూపుమాపటానికి ఏ ఒక్క ప్రణాళికనూ సిద్ధపరచక పోవటమేగాక, ప్రాంతీయ భావంతో ఏ ఒక్క ఆయుర్వేద పాఠశాలనైనా నడపటంలేదు. ఇది చాలా శోచనీయం. శ్రీ త్రిపుర స్థాపించేదాని కన్న వున్న ఆయుర్వేద కళాశాలలో తెలుగు బోధనాభాషగానైనా రూపొందించిన కాగుండెది. దాని విషయంలో ఎన్నో సార్లు వ్యక్తిగా ప్రకటనద్వారా అభ్యర్థించడం జరిగింది.

యూనాని, ఆయుర్వేద మిశ్రితంగా ఏర్పాటయిన బోర్డులోని సభ్యులు కూడా ఈ లాంటి ముఖ్యమైన విషయాలను మూలకు నెట్టుచున్నారు. ఇంతవరకూ అంటే కుమారు 3 సంవత్సరాలనుండి ఈ బోర్డుమెంబర్లు ప్రభుత్వానికి ఆయుర్వేదవైద్య వ్యాప్తికి సలయు నిర్మాణాత్మకమైన ఏ సూచనలనూ ఇచ్చినపాపాన పోలేదు. ఈ విషయంలో తెలంగాణ నుండలి ఏ ఆయుర్వేద వైద్యుడినైనా, లేక అభిమానినైనా విచారించిన పాపాన పోలేదు.

ముఖ్యంగా చెప్పవచ్చిం దేమంటే ఆయుర్వేదం పేరుతో లోటి వైద్యులను ప్రజలను మోసంచేసి డబ్బు గడించే వారిపై తీవ్రదర్యలు తీసుకోవాలి. ఇంతేకాకుండా ఆయుర్వేదవైద్యం చేస్తూ ఆసక్తాలంలోపల్లె ప్రజానీకానికికానివ్వండి లేక, పట్టణ ప్రజలనివ్వండి ఆదుకొనేవైద్యానికి సర్టిఫికెట్లంటూలేవు.

అందుకుగాను ప్రభుత్వం స్వల్ప కాలిక శిక్షణ తరగతులను జిల్లాలయందు ఏర్పాటు చేయాలి. ఇందుకు సుమారు 5 సంవత్సరాలకు పైబడి వైద్యరంగంలో అనుభవమున్న వారిని గ్రహించి వారికి శిక్షణ ఇప్పించి వైద్యులుగా గుర్తించాలి. రెండవ విషయం ముఖ్యంగా చదువరూ వ్రాయనూరానివారికి మూఖపరీక్షల్ని ఏర్పాటుచేసి, దానిలోవారికి తర్ఫీదు ఇచ్చి వార్ని వైద్యులుగా గుర్తించాలి.

తద్వారా కొందరు పార్వర్తపరులు, ఆయుర్వేద వైద్యులను ముక్కుందు మీపు ప్రభుత్వంవల్లనుప్పరానున్నదని బెదిరించి ఏదోవిధంగా శిక్షణ తరగతులలోచేరి సర్టిఫికెటు సంపాదిందమని దానికి ఓ పాత్ర ప్రణాళిక వున్నట్లు చూపించి డబ్బు కొట్టేస్తున్నారు. ఇది అక్రమం. ఈవిషయం ప్రభుత్వానికి తెలుపో తెలియదు.

ఆంధ్రలో విరివిగా ప్రచారంలో వుండి ఆయుర్వేదం విస్తరిస్తున్నది. తెలంగాణాలో అది కొందరి పార్వర్తపరుల బాధకత్వం వల్ల కుంటుబడి పోతున్నది.

ఆంధ్రలోని ఆయుర్వేద వైద్యులలో చాలామంది చదువుకొని ఆ వైద్యంలో అరితేరినవారు, అంతేగాక చాలావరకు రిజిష్టర్ చేయబడ్డవారు, ఈ రెండూ లేనివారు తెలంగాణా వైద్యులు. విశాలాంధ్ర ఏర్పడ్డాక వారి భవిష్యత్తుకు ప్రభుత్వం చక్కని మార్గాల్ని యోచించాలి.

ఇందుకు గాను మన ప్రభుత్వం తెలంగాణ నుండలి ప్రముఖవైద్యుల అభిప్రాయాల్ని సేకరించాలి. ఇప్పుడున్న ఆయుర్వేదబోర్డు, ప్రజా ప్రాతినిధ్యాన్ని కలిగించిది కాదు. వీరికి వైద్యులతో సంప్రదించటం మరే అలవాటే ఇంతవరకూ లేదు.

ప్రభుత్వం ఈ బోర్డును ఏర్పాటు చేసేటప్పుడు సంస్థాన నుండలి ఏ వైద్యుడినైనా, లేక స్థానికంగా వున్న ఏ వైద్యుడితోనైనా సంప్రదించలేదు.

ప్రభుత్వం ఆయుర్వేదాభివృద్ధికి త్రికరణశుద్ధిగా కృషి చేయటానికి సంకల్పించుకుంటే తెలంగాణా యందలి ప్రముఖవైద్యుల, లేక ఆయుర్వేద వైద్యసంఘాల, మండలుల అభిప్రాయాల్ని గ్రహించాలి. ఆంధ్రలో మాదిరిగా ఒక కమిటీని ఏర్పాటు చేయాలి.

తద్వారా ప్రభుత్వానుమతిలేకుండా, వాటిని ప్రభుత్వం అంగీకరించనిచో, ఆయుర్వేద వైద్యులకు చాతుర్మాస్య శిక్షణ తరగతులను వరంగల్లులో శ్రీ టి. వి. రామానుజస్వామివారు ఏర్పాటు చేశారు.

వారుగు సంవత్సరాలపాటు వైద్య విద్య నభ్యసించినా దానిలోని గూఢ విషయాలను గ్రహించలేనివా రెందరో కలరు. అలాంటప్పుడు ఈ శిక్షణా తరగతులవల్ల ప్రయోజనం?

మామిడిపలసవద్ద పెళ్లివారిపై బందిపోటు

రు. 25 వేల నగల దోపిడీ: స్త్రీలకు పిల్లలకు తీవ్రగాయాలు

పాలకొండ, మే 1: ఏప్రిల్ 23 సాయంత్రం మామిడిపలస నుంచి బారువ, శృంగవరం గ్రామాలలో పెళ్లికి వెళ్లేవారిని, దారిలో దొంగలు కొట్టి దోచుకొనిపోయారు. ఈ దారుణ సంఘటన పాలకొండకు 10 మైళ్లలోనే జరిగింది.

బందిపోటు దొంగలు, మగవారినే గాక, ఆడవారు, పిల్లలను కూడా కొట్టి తీవ్రంగా గాయపరిచారు. వారందరూ ఆస్పత్రిలో చేరారు.

బందిపోటుదొంగలు సుమారు రు. 25 వేల విలువగల నగలు తదితర వస్తువులు కొట్టుకొనిపోయారని తెలిసింది.

ఈ బందిపోటు వచ్చి పాలకొండ మట్టుప్రక్కల ప్రాంతంలో ప్రజలు చాలా అందోళన పడుతున్నారని, పొద్దుపోతే బయటకు రాకూడానికి భయంగా ఉన్నదని, దేశీయులు మంత్రి, పోలీసు అధికారులు, వెంటనే తగు చర్య తీసుకొని నేరస్థులను పట్టుకొని, ప్రజల భయాన్ని నివారించాలని, పాలకొండ కాపవసభ్యుడు శ్రీ పి. ఎస్. అప్పారావు విజ్ఞప్తి చేస్తున్నారు.

తర్తూరులో రంగస్వామి రథోత్సవం

బందికొట్కూరు, ఏప్రిల్ 30: ఈ నెల 26 వ యీ సమాపంలోనిర్మిస్తూన్న గ్రామంలో రంగస్వామి రథోత్సవం అతి వైభవంగా జరిగింది. ఆవాడిగ ప్రతి సంవత్

రెండో ప్రణాళికలో వ్యావసాయిక వస్తువుల ధరలు తగ్గుతాయి

రు 4800 కోట్ల ఖర్చువల్ల భయం లేదని శ్రీ వి. టి. కృష్ణమాచారి హామీ

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: రెండో ప్రణాళికలో రు. 4800 కోట్లు ఖర్చు తలకుమించిన భారం కాదు, వ్యావసాయిక వస్తూత్పత్తి వృద్ధివల్ల ఎలాగూ ధరలు తగ్గుతాయి కాబట్టి ద్రవ్యోల్బణం ఎవరినీ బాధించదనీ తమ అభిప్రాయం వివరిస్తూ ప్రణాళికాసంఘ ఉపాధ్యక్షులు శ్రీ వి. టి. కృష్ణమాచారిస్వయంగా ఒకపత్రం ప్రచారం చేశారు.

మూడురోజుల క్రిందట ప్రణాళికా సంఘ సభ్యులు శ్రీ కే. సి. నియోగి పత్రికానికి ఇది జవాబు అని ఈ పత్రం చూస్తేనే తెలిసిపోతోంది.

ప్రణాళికకు రు 4800 కోట్లు ఖర్చు పెట్టే శక్తిగాని, మనదేశానికి లేదనీ, చివరికి అన్నివస్తువుల ధరలూ పెరిగిపోయి, నిరంతరం పెలకతెలమీద ఆధారపడే మధ్యతరగతి ఉద్యోగుల బ్రతుకు బండిలైపోతుందనీ హెచ్చరిస్తూ శ్రీ నియోగి మూడు రోజుల క్రిందట ఒకపత్రం ప్రచారం చేశారు. ఇది చాలదన్నట్లు మరో రు 800 కోట్లు అదనంగా ఖర్చు పెట్టడానికి ప్రణాళికా సంఘం నిశ్చయించినందుకు శ్రీనియోగి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వాలు పన్నులద్వారా అదనపు ద్రవ్యాన్ని ఆర్జించలేవు. పాడుపు పత్రాలద్వారా అనుకున్నంత ధనం సేకరించనూలేరు. చివరికి అన్నివస్తువుల ధరలూ పెరిగిపోయి, ధరల పెరుగుదలతోపాటు పెరిగిపోయే అందవాల పెరుగుదల పీలుగాళ్ళ అసలు కార్యక్రమాలు సన్నగిల్లి ఖర్చుఅంతాసవ్యంగా తేల్తుందని శ్రీనియోగి హెచ్చరించారు.

దీనికి జవాబుగా సోషలిస్టు, భారత ప్రభుత్వం ధరలు పెరిగిపోతాయనే భయం అవసరంలేదనీ, ఆర్థికమంత్రి స్వయంగా పరిశీలిస్తున్నీ, పరిశీలించే రు 1200 కోట్లు వరకు ప్రోమిసరీ నోట్లు అయినా కరెన్సీనోట్లు అచ్చువేసి ప్రణాళిక పూర్తిచేయగలరని నమ్మకాన్నా పని ఒకప్రకటన చేసింది. కార్యక్రమాల ఖర్చులకి అవసరమైన ద్రవ్యం లభ్యమౌతుందని నమ్మకం ఉన్నట్లు ప్రభుత్వం చెప్పింది.

శ్రీ నియోగి విమర్శలకి జవాబుగా, ప్రణాళికాసంఘ ఉపాధ్యక్షులు శ్రీ వి. టి. కృష్ణమాచారి రు. 4800 కోట్ల ఖర్చుకి భయపడి కక్కర్లేదన్నారు. పెరిగిందల్లిన ఆర్థికాభివృద్ధికి, దేశంలో ఆర్థికప్రయోజనాలు తగినట్లే ఖర్చు అంచనాలు చేశారన్నారు.

పోతే శ్రీ కృష్ణమాచారి మూడు ముఖ్యమార్పులు చేశారు.

1. వ్యావసాయికవస్తూత్పత్తిని 40% పెంచాలి. వస్తూత్పత్తి పెరుగుదలవల్ల ధరలు తగ్గితే కొంత ప్రమాణం వరకు తగ్గనిచ్చి, కర్షకులకు పూర్వాదాయానికి తగకుండా మాత్రం జాగ్రత్తపడితే చాలన్నారు.

40% వస్తువుల పెరుగుదలకి 20% ధరలు తగ్గనివ్వాలనేది శ్రీ కృష్ణమాచారి మాదిరి. ఇంతకంటే మరీ ధరలు తగ్గితే వ్యవసాయదార్లకు నష్టం వస్తుంది.

కిందటేడు ధరలు తగ్గేపరిస్థితి, రైతులకు చక్కని ఆదాయం లభించేవిధంగా ప్రభుత్వం ధరలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని కర్షక మిత్రులు గగ్గోలు చేశారు. ఇంక శ్రీ కృష్ణమాచారి మాదిరికి—20% ధరలు తగ్గిందడానికి-వ్యవసాయదార్లు ఒప్పుకోరు సరికదా ప్రణాళికకి ఏ మాత్రం సహాయపడదు. (ఏడాదికి రు 60 కోట్లు అదనపు పన్నులు, అయిదేళ్లకు వ్యావసాయిక వస్తువుల ధరల తగ్గుదల వీటితోటి ఈ మాటు ఎన్నికల్లో కాంగ్రెస్ గెల్చేమాట అబద్ధమై పోతుంది).

శ్రీ కృష్ణమాచారిచేసిన మిగిలిన రెండు మార్పులు ఇవి:

2. పరిశ్రమలు, ఖనిజాలు, రైల్వే రవాణా కార్యక్రమాలను సమన్వయించడానికి ప్రభుత్వంలో స్థాయీ సంఘం స్థాపించాలి.

3. పల్లె ప్రాంతాల్లో ప్రతియింటా పాడుపు పత్రాలు కనిపించే విధంగా ప్రచారం చెయ్యాలి. చెస్తే ఈ విధంగా లభ్యమయ్యేధనం అందరికి రు 500 కోట్లు లభ్యమౌతుంది.

ఈ మార్పులన్నీ శ్రీ కృష్ణమాచారి ఈ కింది విధంగా సమర్థించారు.

ఇప్పటి పరిస్థితిలో ప్రణాళిక అంచనాల్ని రు 4800 కంటె తగ్గించడం సాధ్యంకాదు. ఈ అంచనాలు దేశంలో చాల తోడాలుగా ప్రచారంలో ఉన్నాయి. కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. జాతీయాభివృద్ధిసంఘం ఆమోదించింది.

పెద్ద ఎత్తున పారిశ్రామికాభివృద్ధి, ముఖ్యంగా భారీ పరిశ్రమల అభివృద్ధి జరిగించాలని లక్ష్యం పెట్టుకున్నాం కాబట్టి, ఈ ప్రణాళిక కోసం పెట్టుబడి జాతీయాదాయంలో కనీసం 10% మొదలు 13% వరకూ కావాలి.

విషయాలిలా అని స్పష్టంగా దేశానికి తెలియపరిచే, అవసరమైన సహాయం, కృషి లభ్యమౌతాయి.

ప్రణాళికని అనుకూల జరపడంలో ధరలు మితిమీరి పెరిగిపోకుండా జాగ్రత్తపడ్డం అవసరం. ఈ సందర్భంలో వ్యావసాయిక వస్తూత్పత్తిని 40% వృద్ధిపరచడం తప్పకుండా అవసరం

1955 లోనే ప్రణాళికాసంఘం పదేళ్ళలో వ్యావసాయిక వస్తూత్పత్తిని కనీసం రెట్టింపు చెయ్యాలనే లక్ష్యంతో అందవాల పేళుతోవాలని రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖలు పంపింది. ఆహార వస్తువులు, ముడివస్తువులు, ఫలాలు, కూరగాయలు, పశుసంపద, పాలు, కోడిగుడ్లు వీటన్నిటిని ప్రజలకు రెట్టింపు అందచెయ్యాల వేది ప్రధానాశయం. రెండో ప్రణాళికలో వ్యావసాయిక వస్తూత్పత్తిలో కర్షకులు వృద్ధిపరచాలనికూడా ఆశయం.

కాని మొత్తంమీద ఈ అందవాలు చూస్తే, చాలా తక్కువ అనిపిస్తాయి అసలు ప్రజలకు చాలకపోవడా.

ప్రణాళికలో పెట్టుబడిపత్రాయే ఉండాలికాని ఇంకా ఎక్కువ ఉత్పత్తి చెయ్యాలి. అభివృద్ధి అనేదానికి వ్యావసాయిక వస్తూత్పత్తి వృద్ధికావడం ముఖ్యం. సమాజ వికాసకేంద్రాల్లో మరింత కృషిచేసి, గ్రామాలన్నిటిలో వ్యవసాయాభివృద్ధికి విశేష కృషి చేసినట్లయితే, మూడోసంవత్సరానికి వ్యవసాయవస్తువుల్ని ఎగుమతి చేయడమని ద్రవ్యం తెచ్చుకోవచ్చు.

40% వ్యావసాయిక వస్తూత్పత్తి పెంచి గోధుమల ధర మణుగు పది పదిహేడురూపాయలకు స్థిరపరచాలని శ్రీ కృష్ణమాచారి ఉద్దేశం. వస్తు సమాదాయం 40 % వృద్ధియితే ధరలు 20 % తగ్గినా రైతులకు నష్టంఉండదు సరికదా ఇంకా లాభమే మిగుల్తుంది. ఒకటే జాగ్రత్తపడాలి, ఇదివరకలో అర్థిస్తున్న ద్రవ్యంకంటె రైతులకు తగ్గకూడదు.

ఇందుకు రైతులకు అల్పకాలిక ఋణాలద్వారా పెట్టుబడిలభించ చెయ్యాలి - అంటే మళ్ళీ ఇది ప్రణాళిక పెట్టుబడిలోంచికాదు - పైకి. ఈ కార్యక్రమం ఫలించాలంటే సమాజ వికాస కేంద్రాలఉద్యమం దేశంలో ప్రతి గ్రామానికి విస్తరించి, పల్లెల్లోని ప్రతిమనిషికి పని చెప్పాలన్నమాట.

పరిశ్రమలు, ఖనిజాలు, రైల్వేరవాణాల రెండో ప్రణాళికలో ప్రధానమైనవి. ఇవిగాక మిగిలినవాటి అందవాలు ప్రణాళికలో 1956 అంచనాలకు కొద్దిగా పే ఎక్కువుంటాయి కాని పైమాటి లో మా మొదటి ప్రణాళికలో ఖర్చుకి కొన్ని రెట్టు ఖర్చు పెంచాలని రెండో ప్రణాళికలో అందవాలు చేశారు.

ఇవన్నీ నిర్వహించడానికి సమర్థులైన మనుషులు కావాలి. శిక్షణఇప్పించాలి. సమర్థమైన సంస్థలు నెలకొల్పాలి ఉత్కృష్ట, యంత్ర పరికరాలు విదేశాలనించి రావలసివస్తే సమయానికి రాకపోవచ్చు. ఇందుకుకూడా కీలకంగా ఏర్పాటు చేసుకోవాలి. విదేశీద్రవ్యం చాలకపోయే పరిస్థితి కావచ్చు. అందువల్ల ఈ మూడింటికీ సంబంధించి సంతరకూ (పరిశ్రమలు, ఖనిజాలు, రైల్వే రవాణా) కార్యక్రమాల్లో ఏడిమముందో, ఎదివరకో జాగ్రత్తగా నిర్ణయించుకోవాలి. అవి ఎప్పటికప్పుడు అవసరాన్ని బట్టి మార్చుకోడానికి వీలుగా ఉండాలి. ఈ కార్యక్రమాల మధ్య సమన్వయం సహకారం ఉండాలి.

ప్రణాళిక సంఘం ఒకసారి ఇందుకు ఒక ఏర్పాటు ఏదైనా చెయ్యాలని ఆలోచించిందికూడా. వీటికి సంబంధించిన ప్రభుత్వశాఖల కార్యదర్శులతోనూ ప్రణాళికా సంఘ సభ్యులతోనూ స్థాయీ సంఘం అనేది ఒక ఆలోచన ఈ సంఘం ఏవి ముందు ఏవి వెనక అనే విషయాలు నిర్ణయించవచ్చు. ఇది చివరికంటా జరగాలి. కార్యక్రమాలకు అయిదేళ్లు చాలకపోతే ఈ విధంగానే మార్పు చెయ్యడం మంచిది.

మూడో అంశం పాడుపు పత్రాలు. దేశంలో ప్రతికుటుంబం ప్రతి యిల్లూ, పాడుపు పత్రాలు తీసుకుని ప్రణాళికలో పాల్గొన్నట్లయితే, చాలా ధనం లభిస్తుంది. మొదటి ప్రణాళిక అయిదేళ్లలో పాడుపు పత్రాలవల్ల లభించిన ఋణం రెట్టింపు. కాని ఇందులో చాలామంది సగటాలలో బక్కీలలో తీసుకున్న వారికాని ఏకాద్ధి సంది భాగ్యవంతులలో తప్ప గ్రామాల్లో తీసుకున్నవారు బాగా తక్కువే.

మొత్తం రు 500 కోట్లు ఈ పాడుపు పత్రాలవల్ల లభ్యంకావాలంటే, ఇప్పుడ వస్తున్న మొత్తం రెండేళ్ళలో రెట్టింపవాల్సిన మాట పాడుపు పత్రాల ఉద్యమాన్ని వికాస కేంద్రాలు కూడా విరివిగా జరిపడం అవసరం.

ఈవిధంగా అయితే రెండో ప్రణాళిక తప్పకుండా ఖర్చు అంచనాలు అందుకోవచ్చు.



నేపాల్ రాజు పట్టాభిషేక మహోత్సవానికి భారతప్రభుత్వపు రాయబారవర్గం: శ్రీ యం. దేవగోత్రా, విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ ఎ. కె. చందా, డాక్టర్ యస్. రాధాకృష్ణన్, శ్రీ వి. కె. గోఖలే, విదేశాంగశాఖ ముఖ్యకార్యదర్శి శ్రీ యన్. ఆర్. పిళ్లై.

కమ్యూనిస్టులకు ఇక స్వదేశంపై దృష్టి మళ్లిందా?

అట్లా అవుతే వారి సహకారం సమ్మతమే అని శ్రీ ఖండూభాయ్ ప్రకటన

అహ్మదాబాదు, మే 1: "ప్రస్తుతం కమ్యూనిస్టుపార్టీ విధానంలో, పాల్ఘాట్ సభలో ప్రకటించినట్లు, మార్పులు నిజమయినవి అయితే దేశంలో వారి సహకారాన్ని కాంగ్రెస్ ఆమోదిస్తుంది కాని ఇది ఒక ఎత్తు మాత్రమే అయితే జాగ్రత్తగా వుండక తప్పదు" అని భారత కార్మికమంత్రి శ్రీ ఖండూభాయ్ దేశాయ్ దరియాపూర్‌లో కాంగ్రెస్ సమ్మేళనాన్ని ప్రారంభిస్తూ అన్నారు.

"గత 25 ఏళ్లుగా భారత కమ్యూనిస్టులు తమ విధానాలను ఇతరదేశాల విధానాలకు ముడిపెట్టుకొని, క్షణం క్షణం మారుస్తూ వచ్చారు. ముఖ్యంగా రష్యా విధానాలతో తమ విధానాలను ముడిపెట్టుకున్నారు. ఈ 25 ఏళ్లూ దేశముతో గాని, దేశంలోని పరిస్థితులతో గాని, అవసరాలతో గాని, వీరికి సంబంధమూ శ్రద్ధా లేకపోయింది. వీరి ఆదర్శాల చర్యలూ ఎక్కడో వున్న దేశాలతో ముడిపడి వుండటంవల్ల దేశానికి జరిగింది. ఇప్పుడు పాలఘాట్‌లో 10 రోజులు సమావేశమై తమ విధానం మారిపట్లు వీరు ప్రకటించారు. ఈ మార్పు శాశ్వతమైనది, యథార్థమైనది అయితే వీరితో కలిసి పని చేయడానికి మనకు ఎలాటి అభ్యంతరము లేదు. శాంతియుతమైన, ప్రజాస్వామ్య ధర్మ విహితమైన మార్గాలద్వారా దేశ పునర్నిర్మాణానికి వీరు కూడా పనిచేసే పక్షంలో, వీరి సహకారాన్ని కాంగ్రెస్ ఎన్నడూ తిరస్కరించదు. నిజముగా దేశ అభివృద్ధిని కాంక్షించే అందరూ కాంగ్రెస్‌కు బంధువులే" అని శ్రీ దేశాయ్ అన్నారు.

దేశంలో స్థిరమైన ప్రతిపక్షం లేకపోవడం ప్రజాస్వామ్యానికి ఒకలోపం అంటూ శ్రీ దేశాయ్ ఇలా ప్రసంగించారు. ప్రజా సోషలిస్టు పార్టీ వుందిగాని అందులో ఎంతమంది సభ్యులో, దానికి అన్ని విధానాలు వున్నాయి. అందువల్ల అది స్థిరమైన ప్రతిపక్షంగా రూపొందలేక పోతున్నది. కమ్యూనిస్టు పార్టీ దేశంతో సంబంధం లేదు. ప్రజలతో సంబంధం లేదు. వారికి ఉన్న సంబంధం అల్లా విదేశాలతో నే. ఇప్పుడు వీరు తమ విధానం ఏమో మారిందంటున్నారు. ప్రధాన మంత్రి విదేశాంగ విధానాన్ని మెచ్చుకుంటూ, దేశీయ విధానాలను విమర్శిస్తున్నారు. ఈ విమర్శలు మాకు సమ్మతమే అయితే వీరి మార్పు ఎంతవరకు నిజం అన్నది తేలాలి. తేలితే వారిని ప్రతిపక్షంగా ఆమోదించడానికి అభ్యంతరం కన్పించదు."

"భారత ప్రభుత్వం సమభారత నిర్మాణం నిమిత్తం బలమత్యం పాటించడానికి ప్రయత్నిస్తున్నది. శాంతియుతమైన పద్ధతుల ద్వారా దేశపునర్నిర్మాణ కార్యక్రమాలలో పాల్గొన గల్గటం అన్నది, బలమత్య శాంతికు ముఖ్యం."

కమ్యూనిస్టుపార్టీ పాలిట్‌బ్యూరో

పాట్నా, ఏప్రిల్ 30: భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్రసంఘం, యీ ఉదయం పాలిట్‌బ్యూరోకు తొమ్మిది మందిని ఎన్నుకున్నది. వీరు: పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ్‌ఘోష్, శ్రీ యస్. యస్. మిరజ్‌కర్, శ్రీ యస్. యస్. పంబూద్రిపాడ్, యస్. ఏ. డాంగే, పి. రామమూర్తి, హరికిషన్‌సింగ్ సుర్జిత్, భూపేష్‌గుప్తా, పి. సుందరయ్య, పి. రామేశ్వరరావు, జడ్. ఏ. అహ్మద్.

శ్రీ రామేశ్వరరావు పాట్నాలో కొత్తగా శ్రీ భూపేష్‌గుప్తా ఎన్నిక అయ్యారు.

కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, మే 1: కేంద్ర ప్రభుత్వములో ఉపమంత్రులుగా నియమింపబడిన శ్రీయుతులు సుఖ్‌లాల్ పా, డా॥ మనోహర్ దాస్‌లచే రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఇవాళ పదవీప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంలో ప్రధానమంత్రి తదితర మంత్రులు హాజరైనారు.

బొంబాయిని మహారాష్ట్రులకివ్వాలి

డా॥ కుంజ్రూ అభ్యర్థన

న్యూఢిల్లీ, మే 1: ఫజలాలీ సంఘ సభ్యులలో ఒకరగు డా॥ కుంజ్రూ, ఇవాళ రాజ్యసభలో రాష్ట్రాల బిల్లు విషయంపై ప్రసంగిస్తూ బొంబాయిని ద్విభాషారాష్ట్రంగా చేయడం సాధ్యం గాకపోతే, బొంబాయి నగరాన్ని మహారాష్ట్రుల కివ్వడంతప్ప మార్గాంతర మేమీ లేదని అన్నారు.

విదర్భను మహారాష్ట్రంలో చేర్చితే సరిపోతుందని, మహారాష్ట్రులు అంతితో తృప్తిపడకారని ప్రభుత్వం అనుకొన్నది. కాని అది చాలా పొరపాటైన అభిప్రాయం బొంబాయినగరం విషయంలో మహారాష్ట్రుల మనస్సును కేంద్ర ప్రభుత్వం గ్రహించలేక పోయింది" అని డా॥ కుంజ్రూ విమర్శించారు.

కొత్త మైసూరురాష్ట్ర సమస్యలు

బెంగుళూరు, ఏప్రిల్ 30: 1956 అక్టోబరు మొదటితేదీనాటికి కొత్త మైసూరు రాష్ట్రాన్ని ఏర్పాటుచేసే సందర్భంలో పాతకు రాష్ట్రాలయిన బొంబాయి, మద్రాసు, హైదరాబాదు, కూర్గురాష్ట్రాలతో పరిష్కరించుకోవలసిన ఆర్థికాది వ్యవహారాలను పరిశీలించి తగుఏర్పాట్లుచేసేందుకు అంతర్ రాష్ట్రీయ సంఘమొకటి ఏర్పాటయింది. దానికి మైసూరు ముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్య అధ్యక్షుడు. బొంబాయిరాష్ట్ర సహకారశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్, కూర్గు ముఖ్యమంత్రి శ్రీ పూనాచా, మద్రాసురాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఎ. వి. షెట్టి, అందులో సభ్యులు, హైదరాబాదు ప్రతినిధిగా తీసుకోవలసిన మంత్రి లేరు ఇంకా ప్రకటించలేదు. ఈ సంఘ సమావేశం మే నెలలో జరుగుతుంది.

భారత దేశానికి బ్రిటన్ సహాయం

హైకమీషనర్ శ్రీ మాక్డొనాల్డ్ అభ్యర్థన

లండన్, ఏప్రిల్ 30: తిను భారత దేశంలో బ్రిటిష్ హైకమిషనర్‌గా గడిపిన మూడు 7 నెలలలోనూ జరిగిన విషయాలను బ్రిటిషు ప్రభుత్వానికి తెలియచేయడానికి శ్రీ మాక్డొనాల్డ్ ఈ రాత్రి ఇక్కడికి వచ్చారు.

ఇప్పుడు భారతదేశంలో సాంఘిక, ఆర్థిక అభ్యున్నతికి కృషిజరుగుతున్నదని, ప్రథమ పంచవర్ష ప్రణాళిక పూర్తిచేసుకొని రెండవ పంచవర్ష ప్రణాళిక అమలు జరుపుటకు ఉద్యమిస్తున్నదని, ఈ సమయంలో బ్రిటిష్ ప్రభుత్వము, ప్రజలు భారతదేశానికి సహాయపడాలని అయన విజ్ఞప్తిచేశారు.

భారతప్రభుత్వం అటు పోలియట్ కూటమితో నూ, ఇటు పాశ్చాత్య రాజ్యాల సమూహంతో నూ ముడిపెట్టకోకుండా తన విధానాన్ని నెరుపుకొంటున్నదని అయన చెప్పారు.

దేశంలో వస్త్ర కొరత ఉండదు

న్యూఢిల్లీ, మే 1: దేశంలో, యింతలో వస్త్ర కొరతం రేర్పడుతుందనే భయం అక్కరలేదని, వాణిజ్య మంత్రి డా॥ కర్మార్కర్ యివాళ లోక్ సభలో తెలియచేశారు.

టిబెట్, భూటాన్, సిక్కిం దేశాలకు పాసుపోర్టు లేకుండా బట్టలు ఎగుమతి చేయుటకనుమతి ఆకాశ మిచ్చామని, నేపాల్ విషయంలో కూడా నిబంధనలను సడలించామని అయన చెప్పుకొచ్చారు.

మనం మామూలుగా ఏ దేశాలకు వస్త్రాలు ఎగుమతిచేస్తున్నామో ఆ దేశాలలో జపాన్ పోటీఉన్నదా అని అడుగగా, ఉన్నమాట నిజమేకాని ఎంత ఉన్నదో సరిగా తెలుసుకోవాలనుకొంటున్నామని జవాబిచ్చారు.

ప్రభుత్వం అప్పుడప్పుడుచేసే ప్రకటనలనుబట్టి దేశంలో బట్టల కరవు రావచ్చునేమో భయంఉన్నది. అది రాకుండా చేయడానికి ఏ చర్యలు తీసుకొంటారు అని ప్రశ్నించగా, బట్టలకరవు ఏర్పడుతుందనే భయంలేదు, అందుకే ఎగుమతికి అవకాశం కల్పించాలనికూడా అనుకొంటున్నాము అని కర్మార్కర్ జవాబు చెప్పారు.

మహాత్మాగాంధీ సమాధికి నమూనాలు

న్యూఢిల్లీ, మే 1: అనేకమంది పోటీదార్ల కోరికపై మహాత్మాగాంధీ సమాధికి నమూనాలను సమర్పించడానికి గడువు రేపే ఏప్రిల్ 30 నుంచి జూన్ 30 కి పొడిగించారు. పోటదార్లు తమ నమూనాలను యీ కొత్త తేదీలోగా చీఫ్ ఇంజనీరు, సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ శాఖకు పంపించమని ఉంటుంది.

ఎకోవాల్ సంఘటనకు పరిహారం

చెల్లించడానికిపాకిస్తాన్ నిరాకరణ

న్యూఢిల్లీ, మే 1: నిరోజాల్ సంఘటనలో మరణించిన భారతీయులకు పరిహారం చెల్లించడానికి పాకిస్తాన్ ప్రభుత్వం నిరాకరించింది. ఈ సందర్భంలో భారత ప్రభుత్వ లేఖకు పాకిస్తాన్ ప్రభుత్వం సమాధానమిస్తూ, పాకిస్తాన్ పోలీసులే పరిమితమైనా అతిక్రమించి సంఘర్షణకు కారణులైనారని సమితి పర్యవేక్షకులు ప్రకటించినంతమాత్రం చేత పరిహారం చెల్లించాలని అర్థంకాదు అని వ్రాశారని లోక్ సభలో శ్రీ పాదతాలీఖాన్ ప్రశ్నల సమయంలో తెలిపారు. భారత ప్రభుత్వం తిరిగి మరో లేఖ వ్రాసింది.

సమితి పర్యవేక్షకులు చేసిన ప్రకటనలో ఈ పరిమితి అతిక్రమణకు పాకిస్తాన్ పోలీసులు ముందే కార్యక్రమం అంతా సిద్ధం చేసుకున్నారని స్పష్టపరిచిన అల్లా అని శ్రీ పాదతాలీఖాన్ లోక్‌సభలో తమకి వినిపించారు

పరిహారం చెల్లించాలంటూ తిరిగి భారతప్రధాని పాక్ ప్రధానికి లేఖలో వ్రాశారని చెప్పారు.

ఈ సందర్భంలో అంతర్జాతీయ న్యాయసంస్థకి ఫిర్యాదు చేస్తారా అని శ్రీ కాకాలాల్ అడిగారు.

"అది నేను చెప్పలేను" అని శ్రీ పాదతాలీ అన్నారు. ఏ సంఘటనలకైనా భారత ప్రభుత్వం బాధ్యత ఉందని నిరూపిస్తే భారతప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందని కూడా పాకిస్తానకు తెలియచేశారు. అయినా అవి లీఅంగా నే ఆలోచించడానికి పాకిస్తాన్ ప్రభుత్వం ఒప్పుకోడంలేదు

ఇంకేలాగ అని ఒకరు ప్రశ్నించారు. "సహనం, ఓర్మి" అని మంత్రి జవాబిచ్చారు.

భారతీయునితో మైత్రి ఉద్యోగానికి భంగం

ఫిజీలో ఒక తెల్లజాతి యువతి దుస్థితి

ఫిజీ, మే 1: ఒక భారతీయ యువకునితో స్నేహపూర్వకంగా టెలిఫోన్ పైన మాట్లాడుతున్నందుకు, సువా పట్టణంలోని ఒక ఆస్ట్రేలియన్ యువతికి ఉద్యోగం పోయేటంత పని పింది.

భారతీయునితో సంబంధం పెట్టుకొనడం, వారితో సహవాసాన్ని అంగీకరించడమేనని తెల్ల జాతుల భావం.

ఫిజీ జాతీయులు, భారతీయులు విరిగి వృత్తుల్లో పైకిరావడం, తెల్లవారితో సమానమైన, మించిన నైపుణిని అర్థించడం తెల్లవారికి ఈమధ్య చాలా అందోళన కలిగించింది.

కనీ పోళ మనిషి పూసుకున్నట్లు, భారతీయులకు ఫిజియన్లకు పడదని తెల్లజాతులవారు ఒక దుష్ప్రచారం లేవదీశారు. విదేశాలోటతిగానాలు కరగాడుతున్నారు. కాని భారతీయుల లోనూ ఫిజియన్లలోనూ ఉన్న పెద్దలు ఇలాటి ప్రయత్నాలను ఖండిస్తున్నారు.

ఫిజీలోవున్న భారతీయుల కెవ్వరికీ, తాము భారతీయులమనే భావం తప్ప, భారతదేశంతో వేరే సంబంధాలు లేవు. కాని భారతీయులను భారత దేశానికి పంపించివేయాలని తెల్లవారు చేస్తున్న ప్రయత్నంలో, మిశ్రమ జాతులుగా ఉద్భవించినవారు కూడా తోడవుతున్నారు.

ఈ మధ్య ఒక యూరపియన్ పత్రికారచయిత, తన జాతివారు ఎంత చెప్పినా వినక ఒక భారతీయ కృతానికి వెళ్ళాడు. "ఇంతకు తెగింపుకలిగిన తెల్లజాతి మనిషి ఇంతవరకూ మీరొక్కరే" అని ఆ యింటి వారు ఆయనను పత్కరించారు.

చిత్తూరు

చిత్తూరు, ఏప్రిల్ 30: జిల్లా బోర్డు ఉన్నతపాఠశాలల 102 వ వార్షికోత్సవం నిన్న జరిగింది. కార్యదర్శి కళాశాల ప్రధానాచార్యుడు శ్రీ కె. మల్లు ఘంటెట్టి అధ్యక్షత వహించారు. బహుమతులను శ్రీమతి ఎమ్. ఎల్. ఫానుస్ పంచిపెట్టారు.

పట్టిపులకు శ్రీ కె కాళహస్తీశ్వరం స్వాగతంచెప్పారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎమ్. సి. శేషాచలం వార్షిక నివేదిక సమర్పించారు. శ్రీ కె పురుషోత్తం వందన సమర్పణ చేశారు.

ఎరువుల సప్లై వృద్ధిచేసే సంకల్పం

ప్రభుత్వానుమతి కోసం నిరీక్షణ

మద్రాసు, మే 1: అధికోత్పత్తిని సాధించే నిమిత్తం వ్యవసాయదార్లకు ఎరువుల సరఫరాను పెంచడానికి వ్యవసాయశాఖ సిద్ధంగా ఉంది.

రాష్ట్రంలో నీటి వసతులుగల ప్రాంతాలలోను తుంగభద్ర ప్రాజెక్టు పెండలైక పథకాలక్రింద ఆయకట్టు వృద్ధికి నిర్ణయించుకున్న ప్రాంతాలలోనూ రసాయనిక ఎరువులను సరఫరా చేయడానికి వ్యవసాయశాఖ ప్రభుత్వానుమతికోసం నిరీక్షిస్తున్నది.

వ్యవసాయశాఖ పథకం నిలకడయితే రోజుల్లో 28000 టన్నుల రసాయనిక ఎరువులు నిలవ వుంటాయి. ఈ సంవత్సరం ఏప్రిల్ 30 వ తేదీనాటికి 88000 టన్నుల రసాయనిక ఎరువు నిలవఉంది. రైతులకు ఎక్కువ ఎరువులు సరఫరాచేసే పథకాన్ని అమలు పరచడానికి వ్యవసాయశాఖ ఈ ఎరువులను నిలవచేసి ఉంచింది.

తుపానువల్ల మదనపల్లిలో మామిడితోటలకు నష్టం

మద్రాసు మే 1: గత ఆదివారం వాటి తుపానుమూలంగా మదనపల్లిలో మామిడితోటలకు కొంత నష్టం సంభవించింది. ఒకఅంతరం వర్షంపడ్డది. గాలి బలంగా వీచింది.

కైపూర్, ఏప్రిల్ 30: రాజస్థాన్ ఆర్థిక మంత్రి శ్రీ బ్రిజ్ సుందర్ కర్మ ఎన్నిక అక్రమమని ఎన్నికల విచారణ సంఘం తెలియచేసింది.

శ్రీ పి. పోలిరెడ్డి

మదరాసు, మే 1: ఆంధ్ర పరిశీలకుల శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ పి పోలిరెడ్డి మే 8 వ తేదీ రాత్రి బొంబాయికి వస్తారు. అక్కడ ఆయన సెంట్రల్ సిల్క్‌బోర్డు సమావేశాలకు హాజరై 9 వ తేదీ ఉదయంమదరాసుకు తిరిగివస్తారు.

అది వంట చేయుటకు మంచిదే గాకుండా పుష్టికరమైనటువంటిది కూడా!
HVM. 264-50 TL

కాంక్రీట్ రహదారులు

ఎట్టివిధములైన బరువులకొరకున్ను ఉపయోగము నిమిత్తమున్ను రూపొందించబడవచ్చును.



ట్రివేంద్రం-నాగెర్‌కోయిల్ రోడ్డు

శంకర రోడ్లు సంయుక్తమార్గముయొక్క అగత్య తలతూలా బాగుగా ఉపయోగపడును. అవి గట్టివి మరియు మన్నికైనవి. వాటిని కాపాడుటకు ధన వ్యయ ముండదు, వాటి నిర్మాణపు ప్రథమ ఖర్చు తక్కువ,



ఎసిసి

ది ఎసోసియేటెడ్ సిమెంట్ కాంపనీ లి, సేల్స్ మేనేజర్స్, ది సిమెంట్ మార్కెటింగ్ కం. ఆఫ్ ఇండియా ప్రైవేట్ లి.

SISTA'S CMI-249 TEL

Printed and Publishe for Nageswara Rao Estate (private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.